మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

శనివారం 8 మార్చి 2025 పేజీలు 8

# యాసంగి పంటలకు సాగు నీరందిస్తాం

## - మంత్రి జూపల్లి కృష్ణారావు



**నాగర్‌కర్నూల్,మేజర్ న్యూస్:** యాసంగి పంటలకు సాగునీరు అందేలా ప్రణాళికబద్ధంగా చర్యలు చేపట్టాలని, ప్రాజెక్టుల నుంచి విడుదల చేసిన ప్రతి నీటి చుక్కను పూర్తిస్థాయిలో వినియోగించుకుంటూ.. చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చూడాలని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పరిధిలోని యాసంగి పంట కోసం పస్పుల బ్రాంచ్ కెనాల్ నుంచి రైతులతో కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావు నీటిని విడుదల చేశారు. బైక్ పై తిరుగుతూ.. కాల్వ గట్లను పరిశీలించారు. నీటిని విడుదల చేయడంతో కోడేరు, పానగల్, వీపనగండ్ల, చిన్నంబావి మండల రైతుల పంట సాగుకు సాగునీరు అందుతుంది. దీంతో ఆయకట్టు రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అడిగిన వెంటనే నీటిని విడుదల చేసిన మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రాజెక్టుల్లో ఉన్న నీటి నిల్వల ఆధారంగా సాగు నీటిని పొదుపుగా వాడుకునేందుకు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, పంటలు కోతకు వచ్చే వరకు అప్రమత్తంగా ఉండాలని నీటి పారుదల శాఖ అధికారులను అప్రమత్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ రైతులు దేశానికే ఆదర్శంగా నిలిచేలా వారి సంక్షేమం, అభ్యున్నతికి సీయం రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రైతులకు ఒకే సారి రూ. 2 లక్షల పంట రుణాలను మాఫీ చేశామని తెలిపారు.



వ్యవసాయానికి ఉచిత విద్యుత్, పంట పెట్టుబడి సాయంగా రైతు భరోసా, సన్నాలకు రూ. 500 బోనస్ వంటి రైతు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. పాలమూరు– రంగారెడ్డి ఎత్తిపోత పథకం ప్యాకేజీ -కింద నార్లపూర్ రిజర్వాయర్, ఏదుల రిజర్వాయర్ మధ్య ఓపెన్ కాల్వ నిర్మాణం పనుల అంచనాల పెంపు ప్రతిపాదనలకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని, దీంతో పనులు వేగవంతం కానున్నాయని వివరించారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్ట్ లను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

# రైతన్నల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

## - వేరుశనగ కొనుగోలు కేంద్రం ప్రారంభం
## - ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి మేజర్ న్యూస్.** రైతన్నల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యమని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో నేషనల్ కో-ఆపరేటివ్ కన్స్యూమర్ ఫెడరేషన్, తెలంగాణ రాష్ట్ర సహకార మార్కెటింగ్ సమైక్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వేరుశనగ కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు, ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ దళారుల చేత రైతులు మోసపోవద్దని, మార్కెట్ యార్డులోనే తమ ధాన్యాన్ని విక్రయించాలని సూచించారు, రైతులకు మద్దతు ధర కల్పించడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని తెలిపారు, మద్దతు ధర రావాలంటే రైతులు తమ ధాన్యాన్ని తేమ శాతం లేకుండా నాణ్యతగా మార్కెట్ కు తీసుకురావాలని సూచించారు, ఎన్ సిసిఎఫ్, రాష్ట్ర సహకార మార్కెట్ సమైక్య ద్వారాకొనుగోలు కేంద్రాలు ఈ సంవత్సరం ఆలస్యంగా




ప్రారంభమయ్యాయని, వచ్చే రబి, ఖరీఫ్ పంటల సమయంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభమవుతాయని ఎమ్మెల్యే స్పష్టం చేశారు, ఈ కొనుగోలు కేంద్రాలలో నూనె ధాన్యాలకు సంబంధించిన ప్రతి గింజకు మిగతా 2లో

# మహిళా సాధికారతోనే అభివృద్ధి సాధ్యం

## - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** మహిళలకు హక్కులు,సమాన అవకాశాలు కల్పనతోనే , మహిళా సాధికారత, సమాజ అభివృద్ధి జరుగుతుందని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథి గా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి మహిళా దినోత్సవ వేడుకలు ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల హక్కులు,సమానత్వం,,సాధికారత సాధించేందుకు వేగంగా చర్యలు తీసుకోవాలి అనే అంశంతో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించుకుంటున్నట్లు తెలిపారు.మహిళలు అన్ని రంగాల్లో పని చేస్తూ మందుకు వెళుతున్నారు,ఇంకా ఇంటి లో,పని చేసే స్థలం లో వివక్షత తొలగి పోవాలని అన్నారు. ఇంటి నుండే మహిళలు ఆడ పిల్లల పట్ల వివక్షత విడనాడి మగ పిల్లల తో సమానంగా చూడాలని అన్నారు.ఆడ పిల్లలకు చదువుతో పాటు పనులు చెప్పిన విధంగానే మగ పిల్లలకు కూడా పనులు చెప్పాలని అన్నారు. ఇంట్లో పెంపకంతోనే వివక్ష లేకుండా పెరిగితే వారు మహిళలు జీవితం లో సాధికారత,నిర్ణయాధికారం వస్తుందని అన్నారు. 30 సం.లు దాటిన ప్రతి మహిళ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని,ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించు కోవాలని అన్నారు.మహిళలకు చదువు, ఆరోగ్యం ముఖ్యం అని అన్నారు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ మిగతా 2లో

# రైతుల పట్ల ఈ ప్రభుత్వానికి
# బాధ్యత లేదు.. బాధ లేదు


## - నీరు అందక ఎండిపోతున్న పంట పొలాలను పరిశీలించిన గద్వాల జిల్లా బిఆర్ఎస్ నాయకులు బాసు హనుమంతు నాయుడు



**గద్వాల మేజర్ న్యూస్:** నెట్టెంపాడు లిఫ్ట్ కింద 104 ప్యాకేజీలో సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయని జోగులాంబ గద్వాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాసు హనుమంతు నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు.. శుక్రవారం కేటీ దొడ్డి మండలం కొండాపురం ,గువ్వలదిన్నె, వెంకటాపురం,ఈర్ల బండ,గంగాన్ పల్లి,ఇర్కి చేడు గ్రామంలకు ర్యాలంపాడు రిజర్వాయర్ నుంచి 104 ప్యాకేజ్ కింద సాగునీరు రాక చేతికి వచ్చిన పంట ఎండిపోతున్న పంట పొలాలను డి .ఈ . రామ్ కిషోర్ తో,మరియు చివరి ఆయకట్టు రైతులుతో కలిసి బాసు హనుమంతు నాయుడు పరిశీలించారు. అనంతరం, చారవాణి ద్వారా ఎస్.ఈ . రహీముద్దీన్ తో మాట్లాడి, వెంటనే 104 ప్యాకేజ్ కింద చివరి ఆయకట్టు మిగతా 2లో

# పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

## - జిల్లా వ్యాప్తంగా 36 పరీక్ష కేంద్రాల ఏర్పాటు
## - మాల్ ప్రాక్టీస్ పాల్పడితే ..చీఫ్ సూపర్డెంట్.. డిపార్ట్ ఆఫీసర్ల దే బాధ్యత...
## - జిల్లా అదనపు కలెక్టర్ ఆర్ వెంకటేశ్వర్లు



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** మార్చి 21వ తేదీ నుంచి ప్రారంభం కానున్న పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో చీఫ్ సూపరింటెండెంట్ లు, డిపార్టుమెంటల్ అధికారులకు పదో తరగతి పరీక్షల నిర్వహణపై సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికీ అదనపు కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 21 నుంచి ఏప్రిల్ 2 వరకు జరగనున్న పదో తరగతి పరీక్షల్లో మాల్ ప్రాక్టీస్ కు తావివ్వకుండా పకడ్బందీగా నిర్వహించాలని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 36 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, వాటిలో మొత్తం 6,853 మంది విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నట్లు తెలిపారు. పరీక్షలు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 వరకు నిర్వహించడం మిగతా 2లో

## రైతన్నల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

మద్దతు ధర ఉంటుందన్నారు, వేరుశనగకు 6783 మద్దతు ధర కల్పించినట్లు ఎమ్మెల్యే తెలిపారు, ప్రతి రైతు మద్దతు ధర వచ్చే విధంగా తమ ధాన్యాన్ని మార్కెట్ కు తీసుకురావాలన్నారు, రైతన్నలను కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందన్నారు, అదేవిధంగా గత పాలకుల నిర్లక్ష్యంతో పట్టణంలో 50 పడకల ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రి అని శంకుస్థాపనలు చేశారు తప్ప ఎలాంటి పనులు జరగలేదన్నారు, తాను ఎమ్మెల్యే గెలిచిన నాటి నుండి కల్వకుర్తిలో 100 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి, మంత్రులతో ఒత్తిడి చేసి 45 కోట్ల 50 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయించుకోవడం జరిగిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు, దానికి సంబంధించిన ప్రోసిడింగ్ మంజూరైనట్లు త్వరలో ఆసుపత్రి పనులు ప్రారంభమవుతాయని ఎమ్మెల్యే స్పష్టం చేశారు, ఆసుపత్రిలో స్టాఫ్ కొరత లేకుండా 120 మంది స్టాఫ్ అందుబాటులో ఉండే విధంగా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు, నియోజవర్గంలో 4500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని, పైలెట్ గ్రామపంచాయతీలలో ప్రారంభిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు, అనంతరం మొక్కలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్, మార్కెట్ చైర్మన్ ఉమా మనీలా సంజీవ్ యాదవ్, పిఎసిఎస్ చైర్మన్ తలసాని జనార్దన్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ శ్యామ్, మార్కెట్ వైస్ చైర్మన్ పండిత్ రావు, ఎన్సిసిఎఫ్, రాష్ట్ర మేనేజర్ రవిచంద్ర, ఎన్సిసిఎఫ్ అడ్వైజర్ సిజె రెడ్డి, డిఎం నరసింహారావు, ఎన్ ఈ ఎం ఎల్ డిప్యూటీ మేనేజర్ శ్రీరామ్ రెడ్డి, ఎన్సిసిఎఫ్ అధికారి దువ్వ వినయ్, నాయకులు ఆనంద్ కుమార్, మార్కెట్ సెక్రెటరీ శివరాజ్, నాయకులు ఆనంద్ కుమార్, విజయ్ కుమార్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, సురేందర్ రెడ్డి, అశోక్ రెడ్డి, రమ కాంత్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, రాహుల్, శ్రీకాంత్, సింగల్ విండో డైరెక్టర్లు, మార్కెట్ డైరెక్టర్లు, వివిధ శాఖల అధికారులు, రైతులు, ఎన్సీఎంఎల్ సర్వేయర్లు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి)

జరుగుతుందని తెలిపారు. పరీక్ష హాలులోకి సెల్ ఫోన్లను ఎలక్ట్రానిక్ గూడ్స్, గడియారాలు అనుమతించవద్దని తెలిపారు. పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించడంలో చీఫ్ సూపరింటెండెంట్లదే ప్రధాన బాధ్యత అని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, ఏసీజీ గణేష్, చీఫ్ సూపరిండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, ఇతర విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు వేశారు,బోర్డు మర్చిపోయారు.





**రాజాపూర్ మేజర్‌న్యూస్.:** రాజాపూర్ మండల కేంద్రం నుండి మల్లేపల్లి,ఇదిగాని పల్లి గ్రామానికి వెళ్లే బిటి రోడ్డు వేశారు.బోర్డు మరిచారు.తరచూ ప్రమాదాలకు గురవుతున్నాయి.అధికారులు ఇప్పటికైనా స్పందించగలరని స్థానికులు కోరారు.

## ఇనుగొండ అనాధ ఆశ్రమానికి ఎల్ఐసి మహిళా ఉద్యోగుల చేయూత



**పాలమూరు మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహబూబ్ నగర్ ఎల్ఐసి బ్రాంచ్ మహిళా ఉద్యోగులు ఏనుగొండ అనాధ ఆశ్రమానికి వివిధ రకాల వస్తువులు అందజేసి సేవా దృక్పథాన్ని చాటుకున్నారు. బ్రాంచ్ చీఫ్ మేనేజర్ సురేష్ కుమార్ తో కలిసి శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎనుగొండ అనాధ ఆశ్రమానికి మిక్సీ గ్రైండర్, బకెట్లు, డబ్బులు, మంచి నూనె డబ్బాలు అందజేశారు. అనాధ ఆశ్రమానికి తమ వంతు సహాయాన్ని అందించడం సంతోషంగా ఉందని, భవిష్యత్తులోనూ సహకారం అందిస్తామని వారు తెలిపారు.కార్యక్రమంలో ఏటీఎం శ్రీధర్ రావు, మహిళా ఉద్యోగులు ఉషాదేవి, సుగుణసుందరి, ప్రవీణ,శ్రీ కావ్య,వర్షిని, ప్రియాన్సి, ఐ సిఈ యు, ఏఐఈయూ నాయకులు వీ.రాజేశ్వర్ ఆనందం, నారాయణ నాయక్, శంకర్, డెవలప్మెంట్ ఆఫీసర్లు శ్యాంసుందర్ మహేష్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి



**మక్తల్ మేజర్ న్యూస్** పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏ. రవికుమార్ ఆధ్వర్యంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకుల సహకారంతో మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో షరీఫా మజీద్ లో మైనార్టీ సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం జరిగింది, ఈ ఇఫ్తార్ విందుకు స్థానిక శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ...మైనార్టీ సోదరులకు రంజాన్ మాసం చాలా పవిత్రమైన మాసం నెలరోజుల కఠినమైన ఉపవాస దీక్ష చేస్తున్న మైనార్టీ సోదరులకు రంజాన్ మాసం పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలపడం జరిగింది,మక్తల్ ప్రాంతం మత సామరస్యాలకు ప్రతీక హిందూ%ఃడ% ముస్లిం అన్నదమ్ముల కలిసిపోతూ ఒకరి పండుగలకు మరొకరు శుభాకాంక్షలు తెలుపుకోవడం ఇక్కడి ప్రాంత ప్రజల సంస్కృతి, గత కొద్ది సంవత్సరాల నుండి ఇక్కడి షరీఫా మసీదులో మైనార్టీ సోదరులకు ఇఫ్తార్ విందు ఇస్తున్న మక్తల్ టౌన్ అధ్యక్షులు రవికుమార్ ని ఎమ్మెల్యే అభినందించారు,మైనార్టీ సోదరులతో ప్రత్యేకంగా ఎమ్మెల్యే విజ్ఞప్తి చేస్తూ తమ ప్రార్థన సమయంలో అల్లా దీవెనలు మక్తల్ నియోజకవర్గం ప్రజలపై ఉండాలని, మక్తల్ ప్రాంతం అభివృద్ధి చెందాలని, ఎమ్మెల్యే అన్నారు.ఇఫ్తార్ సమయంలో ఎమ్మెల్యే మైనార్టీ సోదరులకు వివిధ రకాల పండ్లు ఖజూర్ లతో ఉపవాస దీక్షను విరమింప చేయడం జరిగింది, అనంతరం మసీదులో ఏర్పాటు చేసిన విందులో ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ మసీదుల అధ్యక్షులు , షరీఫా మసీద్ కమిటీ సభ్యులు,మక్తల్ మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట : ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** గ్రామాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కల్వకుర్తి మండల పరిధిలోని పంజుగుల గ్రామంలో శుక్రవారం హెచ్ డబ్ల్యూ సి ఏర్పాటుకు ఎమ్మెల్యే నారాయణరెడ్డి పిసీబీ మెంబర్ బాలాజీ సింగ్ తో కలిసి శంకుస్థాపన చేశారు, అనంతరం సుద్ధకల్ గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ బిల్డింగ్, సిసి రోడ్లను ప్రారంభించారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించారు. రఘుపతి పేట గ్రామంలో సబ్ స్టేషన్, చెక్ డ్యాం నిర్మాణం, ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే నారాయణరెడ్డి మాట్లాడారు. గ్రామాల అభివృద్దే దేశాభివృద్ధి అని అన్నారు. గ్రామాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రజా పాలనలో ప్రజలందరూ సంతోషంగా ఉండాలన్నదే తమ లక్ష్యమని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో నియోజకవర్గ అభివృద్ధికి అన్ని రకాలుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే నారాయణరెడ్డి పునరుద్ఘటించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అశోక్ రెడ్డి, ఆనంద్ కుమార్, విజయ్ కుమార్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, సంజీవ్ కుమార్ యాదవ్, చంద్రకాంత్ రెడ్డి, రాజేష్ రెడ్డి, విద్యుత్ శాఖ అధికారులు, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు ఉన్నారు.

## మహిళా సాధికారతోనే అభివృద్ధి సాధ్యం

(మొదటి పేజీ తరువాయి)



మాట్లాడుతూ మహిళల హక్కులు భారత రాజ్యాంగంలో పొందుపరిచాయని తెలియజేశారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు మాట్లాడుతూ అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే దేశం లో మహిళల పట్ల వివక్ష,గృహ హింస,వారి పట్ల చిన్న చూపు కొనసాగుతుందని అన్నారు.దాన్ని ఇంటి నుండి అధిగమించాలని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో మహిళా అధికారులు,వివిధ రంగాల్లోని మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఆటల పోటీలు నిర్వహించి మరియు బాలికలకు కూడా ఆటల పోటీలు నిర్వహించి వారికి బహుమతులు అందజేయడం జరిగింది. జిల్లా కలెక్టర్ ద్వారా సన్మానం చేశారు. మహిళా దినోత్సవం సందర్భంగా వివిధ ఆటల పోటీలలో గెలుపొందిన వారికి కలెక్టర్ మెమోంటో లు అంద చేశారు. సమావేశం లో తొలుత జడ్చర్ల మెడికల్ ఆఫీసర్ డా మనుప్రియ, మిడ్జిల్ మెడికల్ ఆఫీసర్ డా శివ కాంత్ లు సి.పి.అర్ ద్వారా కార్డియాక్ అరెస్టు నుండి ప్రాణాలు ఎలా కాపాడాలి డెమో ద్వారా అవగాహన కల్పించారు. సమావేశం లో జిల్లా మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారిని జరీనా బేగం,భూగర్భ జల వనరుల శాఖ డి.డి.రమాదేవి,జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిని ఇందిరా,వైద్య ఆరోగ్య శాఖ మాస్ మీడియా అధికారిని మంజుల ,అంగన్వాడీ టీచర్స్ ,మహిళా సంఘాల సభ్యులు ,మెప్మా నుండి ఆర్పిస్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బాధ్యత లేదు.. బాధ లేదు



(మొదటి పేజీ తరువాయి)

వరకు నీళ్లు విడుదల చేయాలని కోరారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెట్టెంపాడు లిఫ్ట్ లోని 104 ప్యాకేజీ కింద సాగునీరు అందక ఇప్పటికే వందల ఎకరాలు ఎండిపోతున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని వారు ప్రశ్నించారు..?104 కాలువ ప్యాకేజీ చివరి ఆయకట్టుకు నీళ్లు అందడం లేదన్నారు.. రైతులు వినతి పత్రం ఇచ్చిన ఎందుకు ఇంత నిర్లక్ష్యం వహిస్తున్నారు అని అన్నారు.. సాగు నీటిని అందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను డిమాండ్ చేశారు...చివరి దశకు పంటలు చేరుకున్న నీళ్లు వదిలేందుకు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు ఇంత నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు. రెండు రోజుల్లో కాలువలకు నీరు వదలకుంటే బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసనలు చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికే 450 మంది రైతులను సీఎం రేవంత్‌రెడ్డి పొట్టన పెట్టుకున్నారని ఆరోపించారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక నీళ్లేమో పాతాళంలోకి పోయాయని, నిధులేమో ఢిల్లీకి పోతున్నాయని, నియామకాలు గాల్లో కలిసిపోతున్నాయని విమర్శించారు.కాగా,పరిపాలన చేతగాక.. ఇచ్చిన హామీలను నెరవేర్చలేక సీఎం రేవంత్ రెడ్డిలో అసహనం పెరిగిపోతోందని,అందుకే ఆయన నోటికొచ్చినట్లు కేసీఆర్‌ను, బీఆర్ఎసను విమర్శిస్తున్నారని బాసు హనుమంతు నాయుడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మోనేష్,నూర్ పాషా,మల్దకల్ మండల పార్టీ నాయకులు డి.శేఖర్ నాయుడు, వెంకటేష్ నాయుడు,బీచుపల్లి,ఎస్.రాము నాయుడు,గంజిపేట రాజు,బాసు గోపాల్, కొళాయి భాస్కర్, తిరుమలేష్, కృష్ణ రెడ్డి, కిష్టప్ప, ముని మౌర్య, నక్క రవి, సామేలు, ఆంజనేయులు, శ్రీను, జగదీష్, అంజి, రాజా రెడ్డి, నరేష్ ,చిన్న, ప్రహ్లాద్, శ్రీనివాసులు,సుధాకర్,కృష్ణ గౌడ్, డి ఆర్.నాయుడు, నల్లగట్ల రాముడు, పార్టీ నాయకులు, కార్యకర్తలు యూత్ సభ్యులు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు

## ఎల్ఆర్ఎస్‌తో ప్లాట్ క్రమబద్ధీకరణ చేసుకోండి



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** వ్యక్తిగత ఇంటి స్థలాలు,లే అవుట్ లు క్రమబద్దీకరణ కు ఫీజు చెల్లించి ముందుకు వచ్చేలా అవగాహన కలిగించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ కోరారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో మున్సిపల్ కమిషనర్ లు,రిజిస్ట్రార్,రియల్ ఎస్టేట్ వ్యాపారులు, డాక్యుమెంట్ రైటర్‌లతో ఎల్.అర్.ఎస్.పై సమీక్ష సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఈ నెలాఖరు లోగా ఎల్.అర్.ఎస్ దర ఖాస్తు దారులు ఫీజు చెల్లిస్తే 25 శాతం రాయితీ ఉంటుందని తెలిపారు. నేడు, రేపు (శని,ఆదివారం) కూడా నగర పాలక సంస్థ కార్యాలయం తెరచి ఉంటుందని, దరఖాస్తు దారులు నగర పాలక సంస్థ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ అధికారులు అందుబాటులో ఉంటారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో కమిషనర్‌లు పాల్గొన్నారు

## శ్రీ మల్లిఖార్జున స్వామి బయలు నాటకంలో పాల్గొన్న నాయకులు



**దామరగిద్ద మేజర్ న్యూస్:** మండలపరిధిలోని వత్తుగుండ్ల గ్రామంలో శ్రీ మల్లికార్జున స్వామి బయలు నాటకం ప్రారంభోత్సవం సందర్భంగా ముదిరాజ్ సంఘం తరఫున ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కావలి మొగులప్ప ,ఉపాధ్యక్షులు బి నర్సింలు ,ఎన్ వెంకట్ రాములు ,ఎన్ బాలరాజ్ ,నాదేపల్లి మైపాల్ ,కుమ్మరి నారాయణ ,మరియు వత్తు గుండ్ల గ్రామ నాయకుడు మాజీ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మేకల హనుమంతు ముదిరాజ్ ఆంజనేయులు ముదిరాజ్ ఎస్ఐ నారాయణపేట ఎక్స్ ఎంపిటిసి నారాయణ గజలప్ప శంకర్ నాయక్ హనుమంతు గజలప్ప తదితరులు హాజరై నాటక ప్రదర్శనలు పాల్గొనడం జరిగినది ఇట్టి నాటకానికి ఆర్థిక సాయం వన్నాద వెంకటేష్ ముదిరాజ్ ఓం సాయి ఎలక్ట్రికల్ ముంబై పదకొండు వేల రూపాయలు నగదు మల్లికార్జున స్వామి నాటకానికి ఆర్థిక సాయం చేయడం జరిగినది.

## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత



**మదనాపురం మేజర్‌న్యూస్:** మదనపురం మండల కేంద్రంలోని ఉదయం 6గంటల సమయంలో ఆత్మకూరు వైపు నుండి మదనాపూర్ వైపుకు అక్రమంగా ఆటోలో రేషన్ బియ్యం తరలిస్తున్నారు. సమాచారం రాగా వెంటనే ఎస్సై శేఖర్ రెడ్డి, సిబ్బంది మరియు పౌరసరఫల శాఖ అధికారులు ఉదయం అందాదా 9 గంటల సమయంలో మదనాపురం రైల్వే గేటు వద్ద ఉన్న రేషన్ బియ్యం గల ఆటో లాగా అట్టి ఆటోను అపీ డ్రైవర్ను విచారించగా తన పేరు వెంకటేష్ తండ్రి పేరు బాలస్వామి అమరచింత గ్రామం అని చెప్పుతో సిటి రేషన్ బియ్యం అమరచింత మండలం చుట్టుపక్కల గ్రామాలలో కేజీ పది రూపాయల చొప్పున కొనుగోలు చేసే తమ పందులకు ఆహారంగా ఉపయోగించటానికి తీసుకొని వెళ్ళుచున్నానని చెప్పాడు. పౌరసపర శాఖ ఉపతాసిల్దార్ దుబ్బాక పరమేశ పంచుల సమక్షంలో 9 క్వింటాల్ రేషన్ బియ్యం ను సీజ్ చేసి భద్రత నిమిత్తం స్టాక్ పాయింట్ కొత్తకోట నందు అప్పగించి కేసు నమోదు చేశారు.

## యస్.పి యోగేష్ గౌతమ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన సిఐ రామ్ లాల్



**మక్తల్ మేజర్ న్యూస్** మక్తల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా సిఐ రామ్ లాల్ బాధ్యతలు స్వీకరించిన అనంతరం శుక్రవారం జిల్లా యస్.పి యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ని యస్.పి కార్యాలయంలో పూల మొక్క అందించి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. యస్.పి నూతన సిఐ కి శుభాకాంక్షలు తెలిపి, సర్కిల్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి చట్ట వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని యస్.పి తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేసిన డిఈఓ రమేష్ కుమార్





**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండల పరిధిలోని పలు ప్రభుత్వ పాఠశాలలను జిల్లా విద్యాశాఖాధికారి ఏ.రమేష్ కుమార్ శుక్రవారం తనిఖీ చేశారు.దోమల పెంట ప్రభుత్వ ఉన్నత పాఠశాల, డి ఏ వి పాఠశాల, తెలుగు పల్లి ప్రాథమిక పాఠశాల పదర కేజీబీవీని డిఇఓ రమేష్ కుమార్ ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా డిఇఓ తరగతి గదులకు వెళ్ళి విద్యార్థులతో మాట్లాడారు. పాఠశాలలకు సంబంధించిన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో అమలు జరుగుతున్న మధ్యాహ్న భోజన ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. అనంతరం డిఇఓ మాట్లాడుతూపదవ తరగతి విద్యార్థులు పరీక్షల సమయాన్ని వృధా చేయకుండా సబ్జెక్టుల వారీగా సమయాన్నిఉపయోగించుకునే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. పరిశుభ్రమైన వాతావరణంలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందజేయాలని, ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకునేలా చూడాలని పేర్కొన్నారు. రానున్న పదో తరగతి ఫలితాల్లో 100% ఉత్తీర్ణత కృషి చేయాలని డిఇఓ సూచించారు.తెలుగు పల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు నిర్వహిస్తున్న స్వయం పాలన దినోత్సవంలో విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థినిలకు పాఠాలు బోధించిన విద్యార్థులను డిఇఓ రమేష్ కుమార్ అభినందించారు.

# ఎట్టకేలకు అవినీతి అధికారి సస్పెన్షన్

### - నిధులు దుర్వినియోగం చేసిన వనపర్తి బీసీ డబ్ల్యూ ఓ బీరం సుబ్బారెడ్డి సస్పెన్షన్

### - పిడిఎస్‌యు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పవన్ కుమార్




**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా బీసీ సంక్షేమ అధికారి వీరం సుబ్బారెడ్డిని సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు. పిడిఎస్ యు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు పవన్ కుమార్ మాట్లాడుతూ వనపర్తి జిల్లా కేంద్రంలో బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి విధులు నిర్వహిస్తున్న బీరం సుబ్బారెడ్డి చేసిన అవినీతిని బయటపెట్టి పి డి ఎస్ యు అలుపెరుగని పోరాటం చేసింది అన్నారు ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేసి లక్షల రూపాయలు అవినీతికి పాల్పడ్డ బీరం సుబ్బారెడ్డి పైన చర్యలు తీసుకోవడం అనేది ఇంకొకరికి తప్పు చేయాలని ఆలోచన రాకుండా చేయడం అన్నారు జిల్లాలో విధులు నిర్వహిస్తున్న బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి బీరం సుబ్బారెడ్డి ఎప్పుడు కూడా విద్యార్థుల సంక్షేమం కోసం విద్యార్థుల సమస్యలు పరిష్కారం కోసం ఎప్పుడు పనిచేయలేదు అన్నారు. తను ఎక్కడ విధులు నిర్వహించిన ధనార్జన ధ్యేయంగా అవినీతి అక్రమాలు చేస్తూ విధులు నిర్వహించిన స్థితి ఉందన్నారు సుబ్బారెడ్డి చర్యలు తీసుకోవడం అనేది అవినీతిపరులు ఎంతటి వారైనా తప్పు చేస్తే శిక్షర్హులే అనే నానుడి నిజమని అర్థమవుతుందన్నారు ఇప్పటికైనా తప్పులు చేస్తున్న అధికారులు ఆలోచించుకోవాలని ఎప్పుడూ విద్యార్థుల భవిష్యత్తు కోసం వాళ్ల సమస్యలు పరిష్కారం కోసం పాటుపడాలని అవినీతి అక్రమాలు చేసి సాధించేది ఏం లేదన్నారు అంతేకాకుండా జిల్లాలో సంక్షేమ హాస్టల్లో అనేక సమస్యలు ఉన్నాయని వాటిని గుర్తించి మౌలిక వసతులు కల్పించి సమస్యలు పరిష్కరించాలని పిడిఎస్యు ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా కార్యవర్గంగా డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సాయికిరణ్, గణేష్, రాము, రాఘవేంద్ర, కృష్ణ రెడ్డి, బీచుపల్లి పాల్గొన్నారు.

## మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలి : సిఐటియు జిల్లా అధ్యక్షులు బి. ఆంజనేయులు




**కల్వకుర్తి మేజర్‌న్యూస్ :** మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు బి. ఆంజనేయులు అన్నారు. శుక్రవారం తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ (సిఐటియు అనుబంధం)ఆధ్వర్యంలో కల్వకుర్తి ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి సీనియర్ అసిస్టెంట్ కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు, ధర్నాను ఉద్దేశించి సిఐటియు జిల్లా అధ్యక్షులు బి. ఆంజనేయులు మాట్లాడుతూ గ్రామాలలో పారిశుద్ధ్య సిబ్బంది, వాటర్ మెన్స్, ట్రాక్టర్ డ్రైవర్సు, ఎలక్ట్రీషియన్స్ గా పనిచేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బంది అనేక కష్టనష్టాలకు ఓర్చి నెలల కొద్ది వేతనాలు పెండింగ్ ఉన్నప్పటికీ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుతూ సేవలందిస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వాలు పట్టించుకోక పోవడం బాధాకరమన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు, గ్రామపంచాయతీ కార్మికుల కు జీవో నెంబర్ 51 సవరించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేసి వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు ఇన్సూరెన్స్, ఈపీఎఫ్ సౌకర్యం కల్పించాలన్నారు, బకాయి లేకుండా వేతనాలు చెల్లించాలని, వేతనాల కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఆన్లైన్లో నమోదు కాని కార్మికుల పేర్లను నమోదు చేసి నేరుగా వారికి కూడా వేతనాలు చెల్లించాలన్నారు, కార్మికులందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు, ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి శంకర్, అధ్యక్షులు మహేష్ ,ఉపాధ్యక్షులు అర్జున్, మైసమ్మ ,మంజుల ,కృష్ణమ్మ, లక్ష్మమ్మ ,వెంకటేష్ శ్రీను తదితరులు ఉన్నారు.

## ఘనంగా తిరుమల కొండ బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**లింగాల, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన లింగాల శివారులోని చెన్నోని చెరువు సమీపంలో ఉన్న తిరుమలయ్య గుట్టపై వెలసిన తిరుమలేశుని ఆరాధిస్తూ మూడు రోజులపాటు నిర్వహించే తిరుమల కొండ బ్రహ్మోత్సవాలు శుక్రవారం సాంప్రదాయ రీతిలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ ప్రధాన అర్చకులు తమటం సత్యనారాయణ తిరుమల కొండ ఇతివృత్తం, స్థల పురాణాన్ని వివరించారు. పూర్వం భూలోకంలో సప్త ఋషులు లోక కళ్యాణార్థం యాగమాచరించే సమయాన సప్త ఋషులలో ఒకరైన భృగు మహర్షి త్రిమూర్తులను పరీక్షించ దలిచాడు. బ్రహ్మ మహేశ్వరులను సందర్శించిన పిమ్మట వైకుంఠన గల లక్ష్మీ సమేత మహావిష్ణువును సమీపించి మూడో నేత్రం గల తన పాదంతో తన్ని అవమానించగా లక్ష్మీదేవి అలిగి వైకుంఠాన్ని వీడి భూలోకం చేరుకున్నది. మహావిష్ణువు వే తిరుమలేశుని అంశతో లక్ష్మీదేవిని వెతుకుతూ భూలోకం అరుదించి మొదటి అడుగు బాదేపల్లి (జడ్చర్ల) రెండో అడుగు బల్మూర్ మండలం సమీపాన నల్లబండపై (నర్సాయపల్లి) మూడోవడుగు లింగాల మండల కేంద్రానికి చెరువులో ఉన్న చెన్నోని చెరువు సమీపాన గల తిరుమల కొండపైన మోపినాడని స్థల పురాణం చెబుతున్నట్లు వెల్లడించారు. తిరుమలేశుని పాదం మోపిన పరమ పవిత్రమైన తిరుమలయ్య గుట్టపై వెలిసిన తిరుమలేశుడు పూర్వికులు నుండి నేటి వరకు పూజలు అందుకుంటున్నట్లు తెలిపారు.ఈ ప్రాంతం నుండి తిరుగు ప్రయాణమై తిరుమల గిరులందు సంచరిస్తూ కొండపైన ఆదిశీల విగ్రహంగా మారారని ఈ ప్రాంతమే తిరుపతిగా ప్రసిద్ధికెక్కినట్లు వెల్లడించారు. తిరుపతి వెళ్ళలేని భక్తులు ఈ ప్రాంతంలోని తిరుమల కొండను సందర్శిస్తే స్వామి కృపకు పాత్రులు అవుతారని భక్తుల విశ్వాసం. చెన్నోని చెరువు ప్రాంతంలోని తిరుమలయ్య గుట్టపై మహావిష్ణు అంశ అయినా తిరుమలేశుడు నడయాడిన ప్రాంతంగా భావించి పూర్వికులు నుండి ఇక్కడ తిరుమల ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం బల్మూరులో స్వామి వారి విగ్రహానికి అభిషేకం, కుంకుమార్చన, అఖండ భజన శనివారం బల్మూరు ఆలయం నుండి భజన విగ్రహం ఊరేగింపుతో లింగాలలోని తిరుమలయ్య గుట్టకు చేరడం. రాత్రికి కొండపైన అర్చనలు, నైవేద్యం సమర్పణ కొండ క్రింద భక్తులచే అఖండ భజన ఆదివారం ఉదయం ఏడు గంటలకు కుంకుమార్చన, 10 గంటలకు గండ దీపారాధన 12 గంటలకు కొండపైన అభిషేకం, కుంకుమార్చన, తీర్థ ప్రసాదాల వితరణ కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరుమలయ్య ఉత్సవ కమిటీ రఘునందన్, చంద్రమౌళి ,శ్రీశైలం,వెంకట్ నారాయణ, సత్యనారాయణ, చంద్రశేఖర్, పర్వతాలు, లక్ష్మయ్య, శ్రీనివాసులు, శ్రీకాంత్, బాలస్వామి, స్వామి, సురేష్ ,గణేష్ ,క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యేని ఆహ్వానించిన డిసిసి జనరల్ సెక్రెటరీ



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** నేడు 08-03-2025 రోజు శనివారం ఉప్పునుంతల మండలం అయ్యవారిపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహణ ఉండటంతో శుక్రవారం డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ను పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలసి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుంతల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణకు అందించి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో డిసిసి జనరల్ సెక్రెటరీ జిల్లెల్ల జగత్ రెడ్డి, మండల అధ్యక్షులు కట్ట అనంత రెడ్డి, మామిళ్ళపల్లి దేవస్థాన చైర్మన్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## కేజీటీ పాఠశాలలో సైన్స్ ఫేర్



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని కేజీటీ పబ్లిక్ స్కూల్లో శుక్రవారం నాడు సైన్స్ ఫేర్ ప్రోగ్రాం కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు రాజేష్ గౌడ్ పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైన్స్ ఫేర్ ద్వారా విద్యార్థుల నైపుణ్యత పెరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ మండల కో ఆప్షన్ సభ్యుడు ఎండి మతిన్ భావన తదితరులున్నారు

## ప్రశాంత వాతావరణంలో ఇంటర్ పరీక్షలు-డిఐఈఓ కౌసర్ జహాన్



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** ఈనెల 5 నుండి ఇంటర్ మొదటి సంవత్సరం, 6 నుండి ఇంటర్ ద్వితీయ సంవత్సర పరీక్షలు ప్రారంభమ య్యాయి. జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కౌసర్ జహాన్ శుక్రవారం వివరాలు తెలియజేస్తూ,పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. విద్యార్థులకు పరీక్ష కేంద్రాల గదుల్లో డ్యుయల్ డెస్క్ బెంచీలు,త్రాగునీరు వసతి కల్పించామని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా 36 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు.పరీక్షలు సజావుగా నిర్వహించడానికి జిల్లా పరీక్ష కమిటీ అధికారులు,ఫ్లయింగ్ స్క్వాడ్స్ 2,సిట్టింగ్ స్క్వార్డ్స్ 3,డిపార్టుమెంట్ అధికారులు 36మందిని నియమించినట్లు తెలిపారు.విద్యార్థులు సమయపాలన పాటిస్తున్నట్లు తెలిపారు.శుక్రవారం నిర్వహించిన పరీక్షకు జనరల్ విభాగంలో 9215 విద్యార్థులకు గాను 9045 హాజరయ్యారు.170 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు.ఒకేషనల్ విభాగంలో 2088 విద్యార్థులకు గాను 1999 హాజరవ్వగా 89 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని తెలిపారు.

## 9 న బీసీ రాజకీయ చైతన్య సదస్సు

**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** ఈ నెల 9వ తేదీన క్రౌన్ గార్డెన్ ఫంక్షన్ హాల్, న్యూటౌన్ లో " బీసీ రాజకీయ చైతన్య సదస్సు " నిర్వహిస్తున్నామనీ శుక్రవారం బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమానికి ఎమ్మెల్సీ, బీసీ ప్రజా నాయకుడు, తీన్మార్ మల్లన్న ముఖ్యఅతిథిగా హాజరవుతారని తెలిపారు.ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న బీసీ బంధువులందరూ అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు.

## టెక్నికల్ సర్టిఫికెట్ కోర్స్ ఫలితాలు విడుదల

**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** 2025 జనవరిలో వ్రాసిన టెక్నికల్ సర్టిఫికేట్ కోర్స్ పరీక్షా ఫలితాలను www.bse.telangana.gov.in వెబ్సైట్‌లో పొందుపర్చినట్లు జిల్లా విద్యాశాఖ సూపరిండెంట్ ఎస్ .శంభు ప్రసాద్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.అభ్యర్థులు తమ రూల్ నంబర్,పుట్టినతేదిని వెబ్సైట్లో ఎంట్రీ చేసి ఫలితాలు పొందవచ్చని తెలిపారు.

# బాధితులకు సత్వర న్యాయం చేయాలి - బిఎస్పీ



**నాగర్‌కర్నూల్,మేజర్ న్యూస్:** నాగర్ కర్నూల్ నియోజకవర్గం వర్గం లో కాంగ్రెసు నాయకులు దళితుల పై జరుతున్నదాడులపై యం .పి మల్లు రవి స్పందించి బాదితులు న్యాయం చేయాలని బిఎస్ పి,నాయకులు డిమాండ్ చేశారు శుక్రవారంబహుజన్ సమాజ్ పార్టీ(బిఎస్పీ) ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఇ సమావేశంలో బిఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంతటి నాగన్న, జిల్లా ఇంచార్జ్ పృథ్వీరాజ్, జిల్లా అధ్యక్షులు బోనాసి రాంచందర్ అడ్వకేట్, నాగర్ కర్నూల్ అసెంబ్లీ ఇంచార్జ్ కొత్తపల్లి కుమార్ లు మాట్లాడుతూ తాడుర్ గ్రామానికి చెందిన నిరుపేద దళిత మహిళా మేరమ్మ 2020వ సం.రంలో ఒక జేసిబి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా కొనుగోలు చేసిందనీ అన్నారు. తను 31 %జువీ×%'%వా% లు పూర్తిగా కట్టిందని, మిగిలిన 13 %జువీ×%లు ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ ద్వారా కట్టాలని, %జువీ×% లు పెండింగ్ లో ఉంచిన మాట వాస్తవమని అన్నారు. ఐతే సీజింగ్ ఎజెంట్ అనీ చెప్పుకుని బీజీనాపల్లి మండల కేంద్రానికి చెందిన పవన్ అనే వ్యక్తి మేరమ్మ వద్దు అంటూన్న, అడ్డుపడుతున్న, ఆమెకు ఇష్టం లేకున్నా, తన కొడుకు ఇంటి దగ్గర లేడు అనీ చెప్తూన్న బలవంతంగా ఫోటోస్, వీడియోస్, తెల్ల కాగితంపై నాలుగు అక్షరాలు రాయించుకుని గత 4 నెలలుగా ఒక నిరుపేద మహిళా %జీజదీ% నీ - అక్రమంగా అనధికారికంగా పవన్, అల్లీపూర్ వెంకటస్వామి, అమృత్ రెడ్డి, రామకృష్ణలు తమ వద్ద ఉంచుకోవడాన్ని బిఎస్పీ పార్టీ తీవ్రంగా ఖండిస్తూందనీ పేర్కొన్నారు. ప్రభుత్వం ఒకవైపు మహిళా దినోత్సవం జరుపుతూ, మహిళలకు ఆర్టీసీ బస్సులు లీజుకు ఇస్తామని చెబుతుంటే, ఇక్కడేమో దళిత మహిళా దగ్గర కాంగ్రెస్ పార్టీ నాయకులు %జీజదీ% లు గుంజుకుంటున్నారని దుయ్యబట్టారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లురవి ఈ సంఘటనపై వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. పార్టీలు ఏవైనా న్యాయం మాత్రం ఆ పాలక కులానికేనా అనీ ప్రశ్నించారు. ఏ పార్టీలో ఐనా ఆ కులం వారే ఎంఎల్ఏ లు, ఆ కులానికి చెందిన వాళ్ళే గ్రామ పెద్దలుగా చెలామణి అవుతూ నిరుపేదల ఇండ్లు, భూములు, ఆస్తులు కాజేస్తూ ఉంటే అలాంటి దోపిడీ దారులకు ఎమ్మెల్సీలు, ఎంఎల్ఏ లు ఎలా మద్దత్తు ఇస్తారని నిలదీశారు. ఈ అసెంబ్లీలో 30 ఏండ్లు కష్టపడితే, ఇ రోజు ఎంఎల్ఏ కుర్చీపై వారు ఉన్నారని - ఇంత మంచి అవకాశాన్ని వాళ్ళ అనుచరుల కోసం దుర్వినియోగం చేసుకోవద్దని హితవు పలికారు. అధికారంతో పేద ప్రజల మనస్సుల్లో చిరస్థాయిగా నిలబడాలని, అంతే తప్ప అక్రమ కేసుల కోసం, అన్యాయాల కోసం కాదని స్పష్టం చేశారు. స్థానిక పోలీస్ అధికారులు కూడా ఏకపక్షంగా వ్యవహరిస్తే బిఎస్పీ పార్టీ చూస్తూ ఉండదనీ, అలాంటి అధికారుల ఏకపక్ష విధానాలపై ప్రజాస్వామ్య బద్ధంగా పోరాడుతామని అన్నారు. మేరమ్మ కు అన్యాయం చేసిన వారిపై %బాజ, ూ% అట్రాసిటీ కేసు నమోదు చేసి, రిమాండ్ కు పంపాలని కోరారు. మేరమ్మ కు న్యాయం కోసం అవసరం ఐతే %బాజ, ూ% కమీషన్ ను కూడా సంప్రదిస్తామనీ తెలిపారు. స్థానిక ఎంఎల్ఏ గారు అనుచరుల కోసమే కాకుండా, ప్రజల వైపు కూడా ఆలోచించాలని సూచించారు. వట్టెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అమృత్ రెడ్డిపై అనేక ఆరోపణలు వస్తున్నా, ఆయనను పార్టీలో ఎలా ఉంచుకుంటారని అడిగారు. ధాన్యం లారీ విషయంలో ప్రభుత్వాన్ని, భూమి రిజిస్ట్రేషన్ విషయంలో ఒక నిరుపేద ముస్లిం మహిళను, నేడు %జీజదీ% విషయంలో నిరుపేద దళిత మహిళను ఇలా నిరంతరం ఎవరినో ఒకరిని అధికారాన్ని అడ్డుపెట్టుకుని మోసగిస్తూ, మభ్యపెడుతూ కాలం గడుపుతున్న అమృత్ రెడ్డినీ వెంటనే కాంగ్రెస్ పార్టీలోంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకూ బిఎస్పీ పార్టీ పోరాడుతుందని అన్నారు. ఇ కార్యక్రమంలో బాధిత మహిళ కుమారుడు చక్రవర్తి, బిఎస్పీ వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు మిద్దె మహేష్, అసెంబ్లీ మాజీ అధ్యక్షులు మహేష్ యాదవ్, అసెంబ్లీ కమిటీ ప్రధాన కార్యదర్శి మడుపు నాగేష్, అసెంబ్లీ కమిటీ మెంబర్ హర్ష ముదిరాజ్, బిజీనాపల్లి మండల అధ్యక్ష - ప్రధాన కార్యదర్శులు రాంచందర్ - శివకృష్ణ, టౌన్ అధ్యక్షులు మధు, నాయకులు శేఖర్, రాములు, వనపట్ల రాంచందర్, నాగార్జున, %దీఎఖీ% జిల్లా కన్వీనర్ వెంకటేష్, %దీూఖీ% రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ బీరం సుబ్బారెడ్డిని సస్పెండ్ చేయడం హర్షణీయం

**- తమ ఫిర్యాదుపై విచారణ జరిపి సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్ కు ధన్యవాదాలు**

**- బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్**




**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ బీరం సుబ్బారెడ్డిని సస్పెండ్ చేయడంపై బీసీ పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు.శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వనపర్తి జిల్లా బీసీ అభివృద్ధి అధికారి బీసీ కార్పోరేషన్ కమిషనర్ అప్రూవల్ లేకుండా దాదాపు 16 లక్షల రూపాయలు తన డ్రైవర్, అటెండర్ల పేరు మీద చెక్కు రాసి డ్రా చేశారని, దీనిపై సమగ్ర విచారణ చేపట్టాలని బీసీ పొలిటికల్ జెఎసి ఆధ్వర్యంలో ఫిబ్రవరి 20 వ తేదీన జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేయగా...విచారణ జరిపిన కలెక్టర్ అతనిని శుక్రవారం సస్పెండ్ చేశారన్నారు.వనపర్తి జిల్లాలో బీసీ పొలిటికల్ జెఎసి ఫిర్యాదుతో ఇప్పటికే ముగ్గురు జిల్లా అధికారులు (ఎక్సైజ్ శాఖ జిల్లా అధికారి ప్రభు వినయ్ కుమార్, సివిల్ సప్లయ్ కార్పోరేషన్ జిల్లా మేనేజర్ ఇర్ఫాన్, బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి బీరం సుబ్బారెడ్డి) సస్పెండ్ అయ్యారని, బీసీ పొలిటికల్ జెఎసి ఎల్లపుడూ ప్రజల కోసమే పనిచేస్తుందని, అవినీతి అధికారులు ఎంతటివారైనా వదిలిపెట్టేది లేదని స్పష్టం చేశారు. జిల్లాలో ఇంకా నలుగురు అవినీతి అధికారులు రాజ్యమేలుతున్నారని, వారు మేల్కొని తీరు మార్చుకోకపోతే వారి అవినీతిపై కూడా బీసీ పొలిటికల్ జెఎసి పోరాటం చేయాల్సి వస్తోందని హెచ్చరించారు.బీసీ పొలిటికల్ జెఎసి ఫిర్యాదుకు స్పందించి వెంటనే విచారణ జరిపి అవినీతి అధికారి బీరం సుబ్బారెడ్డిని సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభికి, అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లుకి వనపర్తి జిల్లా ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి నాయకులు గుర్రం రాఘవేందర్ గౌడ్, మ్యాదరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**మహమ్మదాబాద్ మేజర్ న్యూస్.** మహమ్మదాబాద్ మండల పరిధిలోని బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం రోజు మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయినీలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది. ఆ తరువాత సమావేశం ఏర్పాటు చేయనైనది ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా మండల విద్యాధికారిరాజు నాయక్ ఎంఎన్ఓ సురేందర్ రెడ్డి జిహెచ్ఎం వెంకటేశం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఈఓ రాజు నాయక్ మాట్లాడుతూ మహిళలు హక్కులు, సాధికారిత, సమానత్వం కోసం జరిగిన పోరాటాలకు గుర్తుగా వారి విజయాలను స్మరించుకుంటూ ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారన్నారు. ఎంఏఎన్ఓ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ మహిళా దినోత్సవం వెనుక ఒక చారిత్రక నేపథ్యం ఉంది అన్నారు. 1908లో న్యూయార్క్ లో వేలాదిమంది మహిళలు తమ హక్కుల కోసం వీధుల్లోకి వచ్చి ప్రదర్శన చేశారన్నారు ఆ తర్వాత 1910 లోకో పెన్ హాగ్లో జరిగిన అంతర్జాతీయ మహిళా సదస్సులో మార్చి 8వ తేదీని అంతర్జాతీయ మహిళా దినోత్సవం గా ప్రకటించారన్నారు. జిహెచ్ఎం వెంకటేశం సార్ మాట్లాడుతూ ఈ రోజుల్లో మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని సూచించారు. పి ఆర్టియు మండల అధ్యక్షుడు భీమ్ రెడ్డి మాట్లాడుతూ యత్ర నార్యాంతు పూజ్యంతే రమంతే తత్ర దేవత%-% అంటే స్త్రీలు ఎక్కడ గౌరవించబడతారో అక్కడ దైవత్వం వికసిస్తుంది అని అన్నారు. ఈరోజు మహిళలు అన్ని రంగాల్లో సాధించిన విజయాలను గుర్తు చేసుకుంటూ రాజకీయాలు, వ్యాపారం, శాస్త్ర సాంకేతిక రంగం, కలలు క్రీడలు, విద్య ఇలా అన్ని రంగాల్లో మహిళలు తమ దైన ముద్ర వేశారన్నారు. ఆ తరువాత మహిళఉపాధ్యాయినీ లను మెమొంటోలు శాలువాలతోఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు మహమ్మాదాబాద్ అధ్యక్షులు బి బీంరెడ్డి, ప్రధాన కార్యదర్శి పుట్టి శ్రీనివాస్, పి ఆర్ టి యు సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు గీత మేడం, గీత రాష్ట్ర ఉపాధ్యక్షులువిజయ్ కుమార్, హన్మంతు,మంజుల, వనజ లత, యూటీఎఫ్ అధ్యక్షులు వెంకటయ్య, టిపిఆర్టియు కార్యదర్శి అన్న పూర్ణ సంఘాల నాయకులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి మౌంటెన్ సైక్లింగ్ పోటీలకు తరలివెళ్లిన క్రీడాకారులు




**మక్తల్ మేజర్ న్యూస్** తెలంగాణ రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పి .మల్లారెడ్డి, బి.విజయ కాంతారావు ఆధ్వర్యంలో నేటి నుండి ఈనెల 10 వరకు రంగారెడ్డి జిల్లా కోయడ గ్రామంలో జరుగు రాష్ట్ర స్థాయి మౌంటెన్ సైక్లింగ్ పోటీలకు నారాయణపేట జిల్లా నుండి 40 మంది బాలబాలికలు జిల్లా కార్యదర్శి, విశ్రాంత పీఈటి బి.గోపాలం ఆధ్వర్యంలో తరలి వెళ్ళుచున్న సైకిల్ రైడర్స్ ను స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై 2 చారి, ఏ ఎస్ ఐ, పోలీస్ సిబ్బంది అభినందించి, రాష్ట్రస్థాయిలో రాణించాలని, విజయం సాధించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బి.గోపాలం పీఈటి రమేష్ కుమార్ సీనియర్ క్రీడాకారులు గాయత్రి ,పరశు రాములు,రోహిత్, అనూష, తల్లిదండ్రులు నర్సింహులు, మధుబాబు, ఓబ్లేస్ ,జి. శివకుమార్ , ఆంజనేయులు, బాలరాజ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల అందజేత




**కృష్ణ మేజర్ న్యూస్ :** మండలంలోని కున్సి జడ్పీ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి చదువుతున్న 40 మంది విద్యార్థులకు శుక్రవారం పంచాయతీ కార్యదర్శి స్వామినాథ్ పరీక్ష ప్యాడ్ లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో పది పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులకు తమవంతు సహాయంగా పరీక్ష ప్యాడ్లు అందజేశామన్ని పేర్కొన్నారు. కావున విద్యార్థులు పరీక్ష సమయంలో ఆందోళన చెందకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించి, పాఠశాలకు, గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచనలు, సలహాలు సూచించారు. ఆనంతరం విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల అందించిన పంచాయతీ కార్యదర్శిని పాఠశాల బృందం శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంతోషి, ఉపాధ్యాయులు భారతి, సుస్మిత, నరేందర్, నర్సింహులు,రాము,పది విద్యార్థులు ,పంచాయతీ సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులునాయకత్వ లక్షణాలుఅలవరచుకోవాలి ఏ.యం.ఓ.దుంకుడుశ్రీనివాస్



**మహబూబ్నగర్ మేజర్ న్యూస్ :** ఉదండాపూర్ పాఠశాలలో నిర్వహించిన స్వయం స్వపరిపాలన దినోత్స వానికి దుంకుడు శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులు వివిధ కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా నాయకత్వ లక్షణాలను వస్తాయని జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి దుంకుడు శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం నాడు జడ్చర్ల మండలం లోని ఉదండాపూర్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన 'స్వయం పరిపాలనా దినోత్సవానికి' ఆయన పాల్గొన్నారు స్వయంపరిపాలనా దినోత్సవంలో డీఈఓ గా భానుప్రసాద్, ఎంఈఓ గా హరీష్, కాంప్లెక్స్ హెచ్చెమ్ గా భానుతేజ, పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా రమ్య, వివిధ సబ్జెక్టుల ఉపాధ్యాయులుగా విద్యార్థులు చాలా చక్కని ప్రదర్శన కనబరచారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీయంఓ బాలుయాదవ్, జడ్చర్ల ఎంఈఓ మంజులాదేవి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.సుధాకర్ రెడ్డి, అమ్మ ఆదర్శపాఠశాల కమిటీ అధ్యక్షులు పుష్ప, ఉపాధ్యాయులు సురేంద్రనాథ్, పాండునాయక్, రాందాస్, రామేశ్వరి, రమాదేవి, హిమబిందు, ప్రియదర్శిని, అర్చన,రాధిక పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే నిరుపేదల సొంతింటి కల సాకారం

**- ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ**



**లింగాల, మేజర్ న్యూస్:** నిరుపేదల సొంతింటి కలను సహకారం చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నదని, అర్హులైన ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు అందజేస్తామని అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం రాత్రి పైలట్ ప్రాజెక్టు కింద ఎంపికైన అవుసలికుంట గ్రామంలో తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. స్థానికుడైన మాజీ సింగిల్ విండో అధ్యక్షులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రంగినేని శ్రీనివాసరావు తో కలిసి ఆయన మాట్లాడుతూ పైలెట్ ప్రాజెక్టు కింద అవుసలి కుంట గ్రామానికి 45 ఇల్లు మంజూరైనట్లు తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలకు అనుగుణంగా ఎంపిక చేసిన గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను ప్రారంభించినట్లు వెల్లడించారు. ప్రజా పాలన సమయంలో పెట్టుకున్న ప్రతి ఒక్క నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరిగిందన్నారు. పల్లెల్లో గుడిసెలు ఉండకూడదని లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ళను గతంలో నిర్మించినట్లు గుర్తు చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూములను నిర్మించి ఇస్తామని చెప్పి ప్రజలను మోసం చేశారని విమర్శించారు. పేదరిక నిర్మూలన ధ్యేయంగా పనిచేసే కాంగ్రెస్ ప్రభుత్వం తోనే ప్రజలకు సరియైన న్యాయం జరుగుతుందని అన్నారు. పదేళ్లుగా నిరుపేదలు ఇందిరమ్మ పథకం కోసం ఎదురు చూస్తున్నారని గుర్తు చేశారు. నిజమైన లబ్ధిదారుల ఎంపిక కోసం అధికారులు పలుమార్లు ఇంటింటి సర్వే నిర్వహించి అర్హులను గుర్తించారని అన్నారు. పేదలకు అండగా నిలిచే కాంగ్రెస్ ప్రజా పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ఫలాలు అందిస్తామని అన్నారు. ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. పార్టీలకు అతీతంగా అన్ని వర్గాలలో అర్హత ఉన్నవారికి ఏడాదికి ఎకరాకి 12వేలు ఇచ్చే రైతు భరోసా, దేశంలోనే మొదటిసారిగా భూమి లేని ఉపాధి హామీ రైతు కూలీలకు ఏడాదికి 12 వేలు ఇచ్చే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, నూతన రేషన్ కార్డుల జారీ పథకాలపై గ్రామీణ స్థాయిలో అవగాహన కల్పించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. గత ప్రభుత్వ 10 ఏళ్ల పాలనలో ఒక్క రేషన్ కార్డు కూడా నిరుపేదలకు ఇవ్వలేదని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రజా పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులను ఇస్తున్నట్లు తెలిపారు. పేదరికాన్ని నిర్మూలిస్తూ ప్రజా సంక్షేమ ధ్యేయంగా ప్రణాళిక బద్ధంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో అచ్చంపేట నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రంగినేని శ్రీనివాసరావు, మాజీ వైస్ ఎంపీపీ నారాయణ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగేశ్వరరావు, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పూజారి వెంకటయ్య, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇందిరా, పట్టణ మహిళ అధ్యక్షురాలు విజయలక్ష్మి, కాంగ్రెస్ నాయకులు సాయిరెడ్డి, తదితరులు హౌసింగ్ డిఇ ఆనంద్ రెడ్డి, ఎంపీడీవో చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలి : ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యం.తారా సింగ్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యం.తారా సింగ్ అన్నారు. శుక్రవారం కల్వకుర్తి పట్టణ కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు, ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం తారా సింగ్ హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నూతన విద్యా విధానాన్ని తీసుకొచ్చి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందని ఆయన అన్నారు, విద్యార్థుల మీద బలవంతంగా కాషాయకరణ రుద్దుతుందని కేంద్ర ప్రభుత్వం మీద మండిపడ్డారు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలలో విద్య రంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు నెంబర్స్ మెంట్ తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, నూతన డివిజన్ కమిటీని ఎన్నుకోవడం జరిగిందన్నారు, నూతన డివిజన్ అధ్యక్షుడిగా రామ అర్జున్, ఉపాధ్యక్షుడిగా రెహమాన్, నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా జమాలుద్దీన్, సహాయ కార్యదర్శిగా అనూష, కాజా, భాను, 16 మందితో నూతన డివిజన్ కమిటీ ఏర్పడిందన్నారు, ఈ కార్యక్రమంలో వంశీ, శ్రీనాథ్, గౌతం, మోహన్, తదితరులు ఉన్నారు.

## తెలంగాణలో తొలి పూర్తి మహిళా బృందంతో సౌర విద్యుత్ ప్లాంట్ నిర్వహణ



**వనపర్తి,మేజర్ న్యూస్ :** సౌర విద్యుత్ రంగంలో మహిళల భాగస్వామ్యానికి తెలంగాణ లో కొత్త ముందడుగు పడింది. 100 ఎం డబ్ల్యూ వెల్టూర్ సౌర విద్యుత్ ప్లాంట్‌లో ఉదయం పూట కార్యకలాపాలను నిర్వహించే పూర్తి మహిళా బృందాన్ని అప్రావా ఎనర్జీ ఏర్పాటు చేసింది. ఇది భారతదేశంలో మొదటి ఈ తరహా ప్రాజెక్ట్. ఈ బృందంలో దూదిమెట్ల తేజస్విని, అనుష రుద్రముని, ఇందుశ్రీ రుద్రముని, కొరెత సుగుణ వంటి నాలుగు మహిళా ఇంజనీర్లు ఉన్నారు. వీరు ఎలక్ట్రికల్,ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్‌లో ప్రావీణ్యం కలిగి, పరమ్ రెన్యూవబుల్ ఎనర్జీ భాగస్వామ్యంతో ఈ ప్రాజెక్టులో చేరారు. అప్రావా నుండి మరొకరు ఝుస్విని కుమారి పి, మణి దీప్తి మేడ ప్లాంట్ నిర్వహణలో భాగమయ్యారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా ఇంధన రంగంలో లింగ సమతుల్యతకు దోహదం చేయడంతో పాటు, మహిళలకు టెక్నికల్ శిక్షణ, నాయకత్వ నైపుణ్యాలను పెంపొందించే అవకాశాలు లభిస్తున్నాయి. ఇందుశ్రీ రుద్రముని మాట్లాడుతూ, సోలార్ ప్లాంట్‌లో పని చేయడం కొత్త అనుభవంగా, తన కెరీర్ అభివృద్ధికి కీలకమైన ముందడుగుగా భావిస్తున్నట్లు తెలిపారు. సాంప్రదాయంగా పురుషాధిక్యమైన రంగాల్లో మహిళల అవకాశాలను పెంచడానికి అప్రావా ఎనర్జీ కట్టుబడి ఉంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా ఇంధన రంగంలో మహిళల భాగస్వామ్యాన్ని పెంచే దిశగా సంస్థ ముందుకెళ్తోంది.

## మహిళలు తమ విధులలో గొప్పగా రాణిస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలవాలి

**- జిల్లా ఎస్పీ టి . శ్రీనివాస రావు ఐపీఎస్**



**గద్వాల మేజర్ న్యూస్:** మహిళలు తమ విధులలో గొప్పగా రాణిస్తూ అందరికీ ఆదర్శంగా నిలవాలని జిల్లా ఎస్పీ టి .శ్రీనివాస రావు ఐపీఎస్ అన్నారు. రేపు అంతర్జతీయ మహిళ దినోత్సవం మార్చి-8 ను పురస్కరించుకొని ఈ రోజు జిల్లా పోలీస్ కార్యాలయం లోని జిల్లా ఎస్పీ మహిళ అధికారులలో ప్రత్యేక సమావేశం అయ్యారు. ఈ సంధ్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో ఎస్సై నుండి హొమ్ గార్డ్ అధికారి వరకు మహిళ అధికారులు ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని అన్నారు. మహిళలు బయటకు రాని కాలంలో రుద్రమ దేవి లాంటి వారు రాజ్యాలను పాలించారని, సరోజని దేవి లాంటి వారు స్వతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారని, మహిళలకు రాజకీయాలు అంటే తెలియని కాలంలో ఇందిరా గాంధీ దేశాన్ని పాలించారని , జిల్లాకు సైతం కలెక్టర్,ఎస్పి గా వచ్చిన మహిళ అధికారులు మహిళలందరికీ ఆదర్శంగా నిలిచారని గుర్తు చేశారు. ఇప్పుడున్న మహిళ అధికారులు గ్రామీణ ప్రాంతం నుండి ఏంతో కష్టపడి ఈ స్థాయి వరకు వచ్చారని ఎందరో మహిళలకు రోల్ మోడల్ గా నిలుస్తున్నారు అని అన్నారు. ప్రతి మహిళ కూడా తమ కాళ్ళ మీద తాము నిలబడుతూ ఇంట బయట చక్కగా రాణించగలగాలని, మహిళలు ఎందులోనూ తక్కువ కాదని అన్నారు. పోలీస్ స్టేషన్ అంటే ఇప్పటికి చాలా మంది మహిళలు బయపడుతారని ఆ భయాన్ని తొలగించాలని , రాజ్యాంగం కల్పించిన గురుతర బాధ్యతను పారదర్శకంగా అమలయ్యేలా విధులు ఉండాలనీ , మహిళ అధికారులు జిల్లా పోలీస్ పేరు ప్రతిష్టను మరింత పెంచేలా కృషి చెయ్యాలని ఆకాంక్షించారు. అనంతరం అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా ఎస్పీ మహిళల చేత కెక్ కట్ చేయించి మహిళ అధికారులందరికి ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సాయుధ దళ డి.ఎస్పి నరేందర్ రావు, ఎస్బి ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి, అర్ ఐ వెంకటేష్, ఐటీ, డీసీ ఆర్బి, ఎస్బి ఇంచార్జి ఎస్సై రజిత, జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్ ల మహిళ పోలీస్ అధికారులు, అన్ని విభాగాల పోలీస్ అధికారులు, భరోసా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



**మద్దూరు మేజర్‌న్యూస్:** పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారము రోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలోని మహిళా అధ్యాపకులకు, విద్యార్థినిలకు ఆట పోటీలు నిర్వహించి బహుమతుల ప్రధానం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ నారాయణ గౌడ్ మాట్లాడుతూ మహిళలు సాంఘిక, ఆర్థిక రంగాల్లో మహిళా సాధికారత సాధించాలని అన్నారు, మహిళల కష్టానికి తగిన ఫలితం దక్కితేనే నిజమైన మహిళా దినోత్సవం అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సత్యమ్మ, మణెమ్మ, సవిత, గ్రీష్మ చందన, జనార్దన్, నసీర్, ఈశ్వరయ్య, బాలరాజ్, నవీన్, అఖిలేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## నిందితుడిని కఠినంగా శిక్షించాలని నిరసన తెలిపిన ఆశా వర్కర్లు



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** జగిత్యాల జిల్లా రాయికల్ లో ఆశ వర్కర్ గా పనిచేస్తున్న దళిత మహిళను విధులు ముగించుకుని ఇంటికి వెళుతున్న సందర్భంలో ఆమెను అత్యాచారనికి పాల్పడిన నిందితులని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో కల్వకుర్తిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆశ వర్కర్స్ నిరసన తెలిపారు. సందర్భంగా ఆశ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు రఫికసుల్తానా మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగాల్లో అభివృద్ధి చెందినప్పటికీ మహిళలు ఏ రంగంలో చూసిన స్వేచ్ఛగా పనిచేసే పరిస్థితులు కరువయ్యాయని అన్నారు, అత్యాచారం చేసిన వ్యక్తి పై పోలీసులు చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు, ఇప్పటికైనా ప్రభుత్వం సదరు వ్యక్తిపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపడతామని ఆమె హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు బి. ఆంజనేయులు, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకురాలు సుభద్ర, భాగ్యలక్ష్మి, శైలజ, ఇందిర, రామేశ్వరమ్మ, హసీనా, స్వాతి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తారా సింగ్, కల్వకుర్తి డివిజన్ కార్యదర్శి జమాలుద్దీన్, ప్రజానాట్యమండలి జిల్లా కన్వీనర్ బొల్లె జగన్ తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు అవగాహన సదస్సు



**అచ్చంపేట మేజర్ న్యూస్:** అచ్చంపేట పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొరకు అర్హులైన లబ్ధిదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం జరిగిందని. ఇందిరమ్మ ఇళ్లకు ఉచిత ఇసుక సరఫరాలో ఏటువంటి పైరవీలకు తావు లేకుండా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం జరుగుతుందని, ఇందిరమ్మ రాజ్యం ఇంటింట సౌభాగ్యం ఉండాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం అమలు చేయనున్న ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం పథకానికి నమూనా గా ఎంపికైన గ్రామాల్లో నిర్మాణాలు ప్రారంభించడానికి అధికారులు సిద్ధం అవుతున్నారని అన్నారు ఒక్కొక్క ఇంటికి రూ. 5 లక్షల నిధులను నాలుగు విడతలుగా విడుదల అవుతాయని, బేస్మెంట్ లెవెల్ వరకు రూ.1 లక్ష, లెంటెల్ వరకు రూ. 1 లక్ష ,స్లాబ్ పూర్తి అయిన తరువాత రూ.2 లక్షలు, ఇళ్ళు మొత్తం పూర్తి నిర్మాణం, రంగులు, బాత్ రూమ్, టాయిలెట్ నిర్మాణం పూర్తి అయిన తరువాత చివరి విడత రూ.1 లక్ష లబ్ధిదారుల ఖాతా ల్లో నేరుగా విడుదల చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గృహనిర్మాణ శాఖ అధికారులు డీఈ లు,ఏఈలు, అన్ని మండలాల తాసిల్దార్లు, ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు, లబ్ధిదారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి పురుషుడి విజయం వెనక స్త్రీ కృషి ఉంటుంది

### - డి రాజేష్ బాబు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జ



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నాగర్ కర్నూల్ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ప్రాంగణంలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జ్ డి రాజేష్ బాబు , హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడుతూ సమాజంలో మహిళలు పురుషులకు సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారు అని అన్నారు వారు ఎన్నో ఉన్నత పదవుల్లో ఉన్నారు అన్నారు ప్రతి పురుషుడి విజయం వెనక స్త్రీ కృషి ఉంటుంది అన్నారు పూర్వపు రోజుల్లో స్త్రీలు ఇంటికే పరిమితం అయ్యేవారు కానీ ఈ రోజుల్లో స్త్రీలు ఇంటి నుండి ధైర్యంగా బయటకు వచ్చి అన్ని రంగాల్లో రాణిస్తున్నారని మహిళలు చదువులోనే కాకుండా రాజకీయాలు వ్యాపారం మరియు ఇతర అన్ని రంగాల్లో మగవారికి ధీటుగా రాణిస్తున్నారని అన్నారు జి సబితా సెక్రెటరీ డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ మాట్లాడుతూ స్త్రీలు అన్ని రంగాల్లో రాణించాలి అంటే కుటుంబ సభ్యుల సహకారం అందించాలని అన్నారు స్త్రీలకు కూడా పురుషులతో సమానంగా అన్ని రకాల హక్కులు కల్పించడం జరిగింది అన్నారు కాబట్టి స్త్రీలు నిర్భయంగా వారికి నచ్చిన రంగంలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి అన్నారు ఈ సందర్భంగా న్యాయశాఖ మహిళా ఉద్యోగులను శాలువాలు మరియు మెమొంటోలతో సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో కుమారి ఎన్ శ్రీనిధి సెకండ్ అడిషనల్ జూనియర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాధాకృష్ణ బార్ సెక్రెటరీ పర్వత్ రెడ్డి చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎం మధుసూదన్ రావు న్యాయవాదులు న్యాయశాఖ ఉద్యోగులు పాల్గొన్నారు

## మహిళా హక్కుల కోసం ఉద్యమిద్దాం : సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాస్



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవ పోరాట స్ఫూర్తితో శ్రామిక మహిళ హక్కుల కోసం ఉద్యమించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాస్ పిలుపునిచ్చారు బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం రోజు నాగర్ కర్నూల్ టౌన్ లో రామ్ నగర్ కాలనీలో అంతర్జాతీయ శ్రామిక మహిళ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న దోపిడి పీడనలకు వ్యతిరేకంగా పని గంటల తగ్గింపుకై పని దినాల మెరుగుకై వేతనాల పెంపుకై ఓటు హక్కుకై శ్రామిక మహిళా లోకం సుదీర్ఘ పోరాటాల ఫలితంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఏర్పడిందన్నారు అంతర్జాతీయ మహిళా దినోత్సవనికి 115 సంవత్సరాల చరిత్ర ఉందని అంతకన్నా ఎక్కువ చరిత్ర ప్రపంచవ్యాప్తంగా మహిళల పోరాటాలకు ఉందన్నారు తరతరాల నుండి మన సమాజంలో ఆర్థిక అసమానతలు తీవ్రస్థాయిలో వేలుకొని ఉండటం మూలాన మహిళలు అవమానాలకు హింసకు దాడులకు గురవుతున్నారని తెలిపారు శాస్త్ర సాంకేతిక రంగాలలో ఎంతో పురోగతిని సాధించామని అభివృద్ధి వైపుకు దూసుకుపోతున్నామని మన పాలకులు చెప్పుకుంటున్నప్పటికీ ఆడపిల్లలపై మహిళలపై అత్యాచారాలు హింసాత్మక దాడులు ప్రేమను మాథ హత్యలు పెరుగుతున్నాయని పంచాయతీల పేరిట పరువుహత్యల పేరిట వరకట్న దురాచారాల పేరిట గృహింస పేరిట భారతదేశ వ్యాప్తంగా దళిత వెనుకబడిన ముస్లిం మైనార్టీ గిరిజన ఆదివాసి మహిళలపై అమానుషంగా దాడులు హింస హెచ్చరిల్లుతుందన్నారు ప్రభుత్వాలు మహిళాభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని చెప్పుకు తిరుగుతున్నప్పటికీ శ్రామిక మహిళలకు విద్య వైద్యం ఉపాధి కల్పనలో ప్రభుత్వం మొండి చేయి చూపెడుతుందన్నారు రోజురోజుకు పెరుగుతున్న నిరుద్యోగం ఆకలి పేదరికం ఆదాయ అసమానతలు శ్రమదోపిడి వల్ల శ్రామిక మహిళలు పునాదిల్లిపోతున్నారని కొనాలి పోతున్నారు ఒకవైపు చేద్దామంటే పని దొరకపోవడం పని దొరికిన తక్కువ వేతనాలు అధిక పనిగంటలు పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులు వంటి అనేక సమస్యలు మహిళలు వెంటాడుతున్నాయి అన్నారు అందుకే అంతర్జాతీయ మహిళా దినోత్సవ పోరాట స్ఫూర్తితో సమాజంలో గౌరవంగా జీవించడం కోసం ఉపాధి కోసం పని భద్రత కోసం సమాన పనికి సమాన వేతనాల కోసం ఉచిత విద్య వైద్యం కోసం శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా మహిళా హక్కుల కోసం పురుషులను కలుపుకొని ఉద్యమించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి కే గీత జిల్లా నాయకురాలు ఈశ్వరమ్మ మాజీ కౌన్సిలర్ సుమలత బాలవికాస సంస్థ కోఆర్డినేటర్లు ఎల్ శోభ కళ్యాణి రామేశ్వరి హేమలత తదితరులు పాల్గొన్నారు

## శ్రీలక్ష్మి కాన్సెప్ట్ స్కూల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**ధరూర్ మేజర్ న్యూస్:** శ్రీ లక్ష్మీ కాన్సెప్ట్ స్కూల్ నందు ప్రపంచ అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు పురస్కరించుకొని స్కూల్ కరస్పాండెంట్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలు జరిగాయి సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాలవేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళా దినోత్సవం వేడుకలు సందర్భంగా మహిళా ఉపాధ్యాయులచే కేక్ కటింగ్ చేసి మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థుల చేతుల మీదుగా మహిళా ఉపాధ్యాయులకు శాలువాలు కప్పి జ్ఞాపిక తో ఘనంగా సత్కరించారు. స్కూల్ కరస్పాండెంట్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు విద్యాబుద్ధులు మంచిగా నేర్పించాలి.చిన్న వయసు నుంచి పిల్లలకు మంచి విషయాలపై అవగాహన కల్పించాలి అదేవిధంగా సమాజం పట్ల కూడా అవగాహన కల్పించాలి ప్రతి ఒక్కరు ఐదు విషయాలపై శ్రద్ధ వహించాలి చదువు, ఆరోగ్యం ,సమయపాలన, సాంప్రదాయం , నడవడిక అవగాహన ఉండాలి. నేడు పురుషులతో సమానంగా స్త్రీలను కూడా చదువుకోవాలని జరుగుతుంది. అప్పట్లోనే మొట్టమొదటి మహిళా చదువుకున్నది సావిత్రిబాయి పూలే మహిళలు చదువుకోవాలని కృషి చేయడం జరిగింది నేడు పురుషులతో సమానంగా మహిళలు కూడా చదువుకోవడం వల్ల అన్ని రంగాలలో రాణించడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం సమాజంలో సంప్రదాయాలు పాటించడం లేక పోతున్నారు. ప్రస్తుతం మారుతున్న టెక్నాలజీకి అనుకూలంగా ఉండడంవల్ల సంస్కృతి సంప్రదాయాలను మర్చిపోవడం జరుగుతుంది కావున. వాటిని మరవకుండా ప్రస్తుతం టెక్నాలజీ వాడుకునే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. మహిళలను మహిళా దినోత్సవం రోజు మాత్రమే గౌరవించడం కాకుండా ప్రతిరోజు మహిళలను గౌరవించాలని తెలిపారు . కార్యక్రమంలో స్కూల్ స్టాప్ తో పాటు విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మత్స్య సహకార సంఘం ఎన్నికలు నిర్వహించాలి



**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ జిల్లా మత్స్య సహకార సంఘం ఎన్నికలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయేందర బోయి కి విజ్ఞప్తి చేసిన మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షులు గోనెల శ్రీనివాస్ ముదిరాజ్ తెలంగాణ ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు మెట్టుకాడి ప్రభాకర్ ముదిరాజ్ కోరారు జిల్లా మత్స్య సహకార సంఘం పదవి కాలం ఐపోయి గత 18 నెలలు పూర్తి అయినప్పటి నుండి పర్సన్ ఇంఛార్జిగా గంజి ఆంజనేయులు 3 నెలలు మాత్రమే పర్సన్ ఇంఛార్జీగా నియమించడం జరిగిందని పర్సన్ ఇంఛార్జి 3 నెలలు పూర్తయి 6 నెలలు గడుస్తున్నా కూడా ఎన్నికలు జరగకపోవడంతో జిల్లా సహకార సంఘంలో సభ్యులు, డైరెక్టర్స్ ఆందోళన చెందుతున్నారని కలెక్టరుకు వివరించారు తక్షణమే కోఆపరేటివ్ మత్స్య సహకార జిల్లా ఎన్నికలు జరపాలని కోరారు ప్రభుత్వ కార్యక్రమాలలో, మండల కార్యక్రమాలలో ఎమ్మెల్యే మూడా ఛైర్మన్, మున్సిపల్ ఛైర్మన్లు, మండల అధ్యక్షుల జడ్పీటీసీల కార్యక్రమాలలో జిల్లా అధ్యక్షులు గంజి ఆంజనేయులు అనే వ్యక్తి ప్రచారం చేసుకోవడం, పత్రికలలో చేసుకుంటూ అధ్యక్షులుగా ప్రతి గ్రామంలో ఉన్న చేపల సంఘం అధ్యక్షులకు చెప్పుకోవడం జరుగుతున్నందున. చీఫ్ ప్రమోటర్ నుండి 3 నెలల కాలం పరిమితం అయిపోయినందున గంజి ఆంజనేయులును తొలగించాలని ఆ వ్యక్తిపై చర్య తీసుకోవాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**వెల్దండ.మేజర్ న్యూస్** మండల కేంద్రానికి చెందిన జంగిలి ఈదమయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. శుక్రవారం విషయం తెలుసుకున్న స్థానిక బిజెపి మండల అధ్యక్షులు కురుమిద్దె యాదగిరి ఆధ్వర్యంలో బాధిత కుటుంబాన్ని పరామర్శించి తనవంతు సహాయంగా 6000. రూపాయలను అందజేశారు ఆయన వెంట. మండల సింగిల్ విండో వైస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి. బిజెపి నాయకులు. రామస్వామి. విష్ణు గౌడ్. రామకృష్ణ. పెద్దయ్య. వెంకటేష్. యాదగిరి. కుమార్. శ్రీశైలం. గెల్వయ్య. శ్రీనివాస్ రెడ్డి. అనిల్. సైదులు. వెంకటేష్. తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్ న్యూస్** మండల పరిధిలోని మున్ననూరు గ్రామానికి చెందిన రొయ్యల వెంకటయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి ఆర్థిక సహాయం కింద 5000 రూపాయలు పంపించగా ఆ కుటుంబానికి గ్రామ కాంగ్రెస్ నాయకులు అందజేశారు మృతి చెందిన విషయాన్ని ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్యాశీలా రెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి రూపాయలు పంపించారు ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు ధీరమల్లు యాదవ్ సత్యం రాజేశ్వర్ రెడ్డి చిన్న నరసింహ రాములు నరేందర్ రెడ్డి గోవర్ధన్ రెడ్డి నవీన్ రమేష్ స్వామి హర్షవర్ధన్ గౌడ్ తోకల రాజు మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్ లు ఉన్నారు అదేవిధంగా మండల పరిధిలోని బుద్ధారం గ్రామానికి చెందిన తప్పెట బాలయ్య మృతి చెందడంతో ఆ కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం కింద 5000 రూపాయలు పంపించగా గ్రామ కాంగ్రెస్ నాయకులు కుటుంబ సభ్యులు అందజేశారు ఈ కార్యక్రమంలో యూత్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్ యాసరాములు పానుగంటి నాగేష్ నాగరాజు అన్నారం బుద్దయ్య మల్లయ్య మేకల మల్లయ్య దేవయ్య బాలస్వామి తదితరులు ఉన్నారు

## చెట్టుపై నుంచి పడి వ్యక్తి మృతి

**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని తిమ్మాయపల్లి గ్రామానికి చెందిన ఎల్లుగారి సత్తయ్య(40)చెట్టుపై నుంచి కిందపడి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తిమ్మాయపల్లి గ్రామానికి చెందిన ఎల్లుగారి సత్తయ్య గత నెల 23వ,తేదీన చెట్టుపైకి ఎక్కి కొమ్మలు నరుకుతుండగా అదుపుతప్పి ప్రమాదవశత్తు కిందపడ్డాడు.సత్తయ్యకు బలమైన మూగ దెబ్బలు తగిలాయి చికిత్స నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం మరణించినట్లు,సత్తయ్య అన్న కుమారుడు నరేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు.

## డ్రంక్ డ్రైవ్ వ్యక్తికి రెండు రోజులు జైలు శిక్ష తో పాటు 2500/- రూ. జరిమానా : ఎస్ఐ రాజు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** దామరగిద్ద పోలీస్ స్టేషన్ పరిధిలోని కానుకుర్తి గ్రామానికి చెందిన మ్యాథరి రాజు తండ్రి బోసప్ప వయస్సు:25 అనే వ్యక్తి మద్యం సేవించి బండి నడుపుతుండగా తేది:21.11.2024 నాడు దామరగిద్ద పోలీసుల వాహనాల తనిఖీల్లో డ్రంక్ డ్రైవ్ నిర్వహిస్తే ,అట్టి వ్యక్తి మద్యం అధికమోతాదులో తాగాడని 270% రాగా అతని పై కేసు నమోదు చేసి ఈ రోజు అనగా తేది:07.03.2025 నాడు కోర్టు డ్యూటీ ఆఫీసర్ ఎల్లప్ప కోస్గి కోర్టు మెజిస్ట్రేట్ ఫర్హీన్ బేగం ముందు హాజరు పరచగా మ్యాథరి రాజు కి రెండు రోజుల జైలు శిక్ష మరియు 2500 జరిమానా విధించారు. అతనిని రిమాండ్ తరలించడమైనది అని ఎస్ఐ రాజు తెలిపారు. వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మద్యం సేవించి వాహనాలు నడిపితే అట్టి వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని ఎస్ఐ రాజు హెచ్చరించారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఆశన్ పల్లి గ్రామం లోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయులై ఉదయం ప్రార్థన సమయం నుండి మధ్యాహ్నం వరకు చక్కగా పాఠాలు బోధించారు. జిల్లా కలెక్టర్ గా చెట్టుకింది మహేశ్వరి, జిల్లా విద్యాధికారిగా కిరణ్, మండల విద్యాధికారిగా ముక్కు ఉమామహేశ్వరి, ప్రధానోపాధ్యాయులుగా భానుప్రసాద్ మిగతా విద్యార్థులు అందరు ఉపాధ్యాయులుగా విధులు నిర్వర్తించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆనంద్, ఉపాధ్యాయులు మహేష్, శారద, మరియు విద్యార్థులు గ్రామ యువకుడు రవీందర్ రెడ్డి, అవుటి సురేష్ పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



**మల్దకల్ మేజర్ న్యూస్:** విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠాలు చెప్పే అలరించారు. మల్దకల్ మండలం పరిధిలోని బిజ్వారం గ్రామంలో శుక్రవారం ఎస్సీ కాలనీలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు చెప్పడంతో పాటు ఎంఈఓ గా ఉపాధ్యాయులుగా పాఠశాలకు రావడం పలువురిని ఆకట్టుకుంది. విద్యార్థులే ఉపాధ్యాయులుగా చక్కటి పాఠాలను బోధించారు. డీఈవోగా అభిషేక్, ఎంఈఓ అఖిల్, హెచ్ఎం శ్రావణి, ఉపాధ్యాయులుగా సింధు, ప్రేమలత, లలిత, మాళవిక, నిక్షిత, అమృత ఉపాధ్యాయులుగా ఇతర విద్యార్థులు వివరించారు. పాఠశాల హెడ్ మాస్టర్ బి నాగరాణి మాట్లాడుతూ విద్యార్థులు నిత్యజీవితంలో కూడా ఉన్నత చదువులు అభ్యసించి, ఉన్నతస్థాయికి ఎదగాలని విద్యార్థులకు ప్రధానోపాధ్యాయురాలు బి. నాగరాణి సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్ ఎం మల్లికార్జున్, జాకీర్, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం




**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని సిద్దోటం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు.విద్యార్థులే ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు టీచింగ్ ఉపకరణలతో చాలా చక్కగా బోధించడం జరిగింది. డీఈవోగా నందకుమార్, ఎంఈఓగా సత్యనారాయణ, కాంప్లెక్స్ హెచ్ఎంగా నవీన్ కుమార్, హెచ్ఎంగా పవన్ కళ్యాణ్, ఉపాధ్యాయులుగా ప్రవ్యశ్రీ, ఇందు, రిషిక్ విధులు నిర్వహించారు.ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవికుమార్ యాదవ్, ఉపాధ్యాయులు హమీద్ అకిల్,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



**మఖ్తల్ మేజర్ న్యూస్** పట్టణ కేంద్రంలోని యం.పి.పి.యస్, జి పి పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవాన్ని జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి అనిల్ గౌడ్ విచ్చేసి ఉపాధ్యాయులైన విద్యార్థుల బోధనను పరిశీలించి భవిష్యత్ లో కూడా మీరు బాగా చదివి ఉన్నత స్థానాలలో నిలవాలని తెలుపడం జరిగింది. అదే విధంగా కలెక్టర్ గా మంజుల, అడిషనల్ కలెక్టర్ గా హర్షిత, డిఈఓ గా మల్లీశ్వరి,యంఈఓ గా వైష్ణవి, హెడ్మాస్టర్ గా శ్రీజ, ఉపాధ్యాయులుగా జోషిత, రామకృష్ణ, సాయినిత్య చరణ్, భవాని, రేఖ, శిరీష, సాయి కీర్తన, నందిని, రామ్ చరణ్ తదితరులు తమ పాత్రలను పోషించిన విద్యార్థులను ప్రధాధాపాధ్యాయులు పరంధాములు, ఉపాధ్యాయులు అశోక్, దీప, ఆర్కె అశోక్, బాబు, శ్రీ విద్య ను అభినందించారు.

## శ్రీ సాయి సరస్వతి విద్యా మందిర్ హై స్కూల్ నందు ఘనంగా స్వపరిపాలన దినోత్సవ కార్యక్రమం



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ మండల కేంద్రంలోని శ్రీసాయి సరస్వతి విద్యా మందిర్ హై స్కూల్ నందు స్వపరిపాలన దినోత్సవం జరుపుకోవడం జరిగింది . ఇందులో కలెక్టర్ గా వ్యవహరించిన కుమారి భవాని, డీఈఓ గా మాస్టర్ సురేష్ ,ఎం ఆర్ వో గా మాస్టర్ సోఫియాన్ ,ఎంఈఓ గా మాస్టర్ వేణుగోపాల్, స్వపరిపాలన హెడ్మాస్టర్ గా కుమారి నాగచైతన్య వ్యవహరించారు. వీరికి ఉత్తమ బోధన కనపరిచిన వారికి బహుమతి ప్రధానోత్సవం జరిగింది. బహుమతి ప్రధాన కార్యక్రమానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ అనూష బహుమతి ప్రధానం చేస్తూ విద్యార్థుల్లో పట్టుదల ,ధైర్యం ,సాహసం ఉంటే ఏదైనా సాధించవచ్చని ఉద్బోధించారు .చిన్నతనం నుండే మంచి అలవాట్లు మంచి నడవడిక చాలా ముఖ్యమని వారు విద్యార్థులకు తెలియజేశారు. పాఠశాల కరస్పాండెంట్ మరాఠీ నారాయణ పాఠశాల హెచ్ఎం శ్రీమతి అన్నపూర్ణ ఉపాధ్యాయ బృందం అనిత అంజలి అఖిల అశ్విని అనూష భారతి పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్,**మండలంలోని ప్రభుత్వ మండల ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వపరి పాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.మండలంలోని చిన్న చింతకుంట (హరిజనవాడ),మద్దూరు, కురుమూర్తి, చిన్న వడ్డేమాన్, గూడూరు ,లాల్ కోట, పల్లమర్రి, అమ్మాపూర్ తదితర గ్రామాలలోని మండల ప్రాథమికోన్నత ,మండల పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరిస్తూ టి ఎల్ ఎం ఉపయోగించి ఎఫ్ ఎల్ ఎం పద్ధతిలో విద్యాబోధన చేశారు.స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహిస్తున్న పాఠశాలలను ఎంఈఓ మురళి కృష్ణ సందర్శించి ఉపాధ్యాయులకు వ్యవహరించిన విద్యార్థిని విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆయా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, సి ఆర్ పి లు విజయసింహ, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

## కనీస వేతనాల జీవో తక్షణమే సవరించాలి : సిఐటియు



**పాలమూరు మేజర్ న్యూస్ :** 73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్ కనీస వేతన డ్రాఫ్ట్ కనీస వేతనాల జీవోను సవరించాలని శుక్రవారం సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా లేబర్ కమిషనర్ సూపర్డెంట్ రఘువీర్ కు వినతి పత్రం ఇచ్చారు. కనీస వేతనం 26,000 నిర్ణయించి అమలు చేయాలని,నెలకు 4,628 రూపాయలతో బ్రతకాలని బిజెపి ప్రభుత్వం చెప్తుందని, ఇది ఎలా సాధ్యమవుతుందని, కార్మికుల వేతనాల పట్ల బిజెపికి కాంగ్రెస్కు పెద్ద తేడా కనబడడం లేదని తెలిపారు. కనీస వేతనాలకోసం దీనికోసం కార్మికులు తిరగబడి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిఐటి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ కురుమూర్తి, వెంకటయ్య, కేశవులు, హనుమంతు, వెంకట్ రాములు, నాగేష్, కనకయ్య, రామచంద్రయ్య తదితరులు వినతి పత్రం ఇచ్చిన వారిలో ఉన్నారు.

## శాంతియుత వాతావరణంలో ఇంటర్ పరీక్షలు -మిడ్జిల్ ఎసై శివ నాగేశ్వర్ నాయుడు



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ జూనియర్ కళాశాల మిడ్జిల్ సెంటర్ లో శుక్రవారం రోజు నిర్వహించిన ప్రథమ సంవత్సరం ఇంగ్లీషు పరీక్షలో 110 గురు విద్యార్థులకు 108 గురు విద్యార్థులు పరీక్షకు హాజరు అయినారు 02గురు విద్యార్థులు గైహాజరు ఆయినారు.ఒకేషనల్ కోర్సులో ప్రథమ సంవత్సరం ఇంగ్లీషు పరీక్షకు 59గురు విద్యార్థులకు గాను 57గురు హాజరు అయినారు 02గురు గైహాజరు ఆయినారు. మిడ్జిల్ సెంటర్లో మొత్తం 169గురు విద్యార్థులకు గాను 165గురుహాజరు అయినారు. 04గురు గైహాజరు ఆయినారని చీఫ్ సూపరింటెండ్ పీ తిరుపతయ్య తెలిపారు. పరీక్షా కేంద్రాల సమీపంలోని అన్ని జిరాక్స్ సెంటర్లు, ఇంటర్నెట్ సెంటర్లు మూసివేశారు . శాంతియుత వాతావరణంలో పరీక్షలు జరిగేలా ఎసై శివనాగేశ్వర్ నాయుడు మరియు సిబ్బంది విజ్ఞప్తి చేశారు.

## సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

### భూభారతిలో భాగంగా వీఎల్ వోల నియామకంపై హర్షం వ్యక్తం



**మక్తల్ మేజర్ న్యూస్** తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా ప్రతి గ్రామానికి ఒకవిఎల్ఓ నియమిస్తామని క్యాబినెట్ ఆమోదం తెలపడంతోపాటు పూర్వ వీఆర్ఏ వీఆర్వోలు ను తీసుకుంటున్నందుకు. మక్తల్ మున్సిపాలిటీ వార్డు ఆఫీసర్లు, జూనియర్ అసిస్టెంట్లు అందరి సమక్షంలో మున్సిపల్ కార్యాలయం వద్ద సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. మాతృ శాఖకు తమను తీసుకోవడం చాలా ఆనందంగా ఉందని.. సీఎం రేవంత్ రెడ్డికి, రెవెన్యూ శాఖ మంత్రివర్యులకు, ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి తోపాటు అధికారులు లచ్చిరెడ్డి, సునీల్ కుమార్ లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆధికారులు, జూనియర్ అసిస్టెంట్లు ఎంఆంజనేయులు, వినోద్ కుమార్, నాగరాజు, అంజప్ప, నర్సిములు, అనంత లక్ష్మి, నిర్మల, సునీత, మురలీదర్, విష్ణప్ప, రామచందర్, వెంకటయ్య పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**- రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు**

**- నియోజకవర్గ మహిళలకు అన్నివేళల అండగా ఉంటాను - గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి**





**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల జిల్లా కేంద్రంలోని గద్వాల టౌన్ నందు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రపంచ అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు పురస్కరించుకొని ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమెహన్ రెడ్డి హాజరయ్యారు. సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాలవేసి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే సతీమణి మహిళా దినోత్సవం వేడుకలు సందర్భంగా ఎమ్మెల్యే సతీమణి మహిళలతో చిన్నారితో కలిసి కేక్ కటింగ్ చేసి మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. వివిధ పాఠశాల చిన్నారుల చే నిర్వహించిన సంస్కృత కార్యక్రమాలను, నృత్య ప్రదర్శనను, చిన్నారులను అభినందించిన మంత్రి మరియు ఎమ్మెల్యే, ఎమ్మెల్యే సతీమణి, ఎమ్మెల్యే మాతృమూర్తి తిలకించారు. అనంతరం ఎమ్మెల్యే సతీమణి చేతుల మీదుగా వివిధ రంగాలలోని మహిళా ఉద్యోగులకు శాలువాలు కప్పి జ్ఞాపిక తో ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే దంపతులు కి అంగన్వాడి టీచర్లకు , ఆశా వర్కర్లు ఎఎన్ఎంలు, మహిళా సమాఖ్య సభ్యురాలు గజమాలతో ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలందరికీ ముందుగా మహిళా దినోత్సవ శుభాకాంక్షలు. నేడు తెలంగాణ రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి నాయకత్వంలో మహిళలకు పెద్దపీట వేసి మహిళల అభివృద్ధి కొరకు అనేకమైన సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టడం జరిగింది. మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాలలో రాణించడం జరుగుతుంది . మంత్రి మాట్లాడుతూ మహిళలందరికీ ముందుగా మహిళా దినోత్సవ శుభాకాంక్షలు. ఏ ప్రభుత్వాలు వచ్చినా ప్రతి ఒక్క ప్రభుత్వం కూడా ప్రజల సంక్షేమం కొరకు మహిళల అభివృద్ధి కొరకు కృషి చేయడం జరుగుతుంది అని తెలిపారు. ప్రస్తుతం సమాజంలో ఎన్నో సంఘటనలు జరుగుతున్నాయి కాబట్టి మహిళలు వాటిని ఎదుర్కొనే విధంగా ఉండాలి అంటే ధైర్యవంతురాలు గా ఉండాలని కోరారు. చిన్న వయసు నుంచి పిల్లలకు మంచి విషయాలపై అవగాహన కల్పించాలి అదేవిధంగా సమాజం పట్ల కూడా అవగాహన కల్పించాలి ప్రతి ఒక్కరు ఐదు విషయాలపై శ్రద్ధ వహించాలి చదువు, ఆరోగ్యం ,సమయపాలన, సాంప్రదాయం , నడవడిక అవగాహన ఉండాలి. నేడు పురుషులతో సమానంగా స్త్రీలను కూడా చదువుకోవాలని, అప్పట్లోనే మొట్టమొదటి మహిళా చదువుకున్నది సావిత్రిబాయి పూలే మహిళలు చదువుకోవాలని కృషి చేయడం జరిగింది నేడు పురుషులతో సమానంగా మహిళలు కూడా చదువుకోవడం వల్ల అన్ని రంగాలలో రాణించడం జరుగుతుందని తెలిపారు. ఆరోగ్యం ప్రతి ఒక్కరూ తమ జీవితం ప్రతిరోజు ఒక గంట పాటు ఆరోగ్యం పట్ల శ్రద్ధ చెప్పితే లాంటి వైద్యానికి ఆసుపత్రికి వెళ్లే పరిస్థితి ఉండదు ఆరోగ్యంగా ఉంటే ఎంత కష్టమైన పనినైనా సులభంగా చేయగలం అని తెలిపారు. ప్రస్తుతం చిన్న పిల్లలకు గుండెపోటు రావడంతో వారు మరణించడం జరుగుతుంది. ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రతి ఒక్కరు ఒక గంట సమయం కేటాయించాలని సూచించారు. మహిళలు మన జీవితంతోపాటు సొంతంగా స్వయం ఉపాధి పొందే విధంగా మహిళా సంఘాలు గ్రామీణ ప్రాంతాలలో ఉంటాయి వాటికి ప్రభుత్వం నుండి రుణాలు రావడం జరుగుతుంది. వాటి ద్వారా మహిళలు మహిళా సంఘాలతో చిన్నచిన్న పరిశ్రమలలో కుటీర పరిశ్రమలను ఏర్పాటు చేసుకొని జీవన ఉపాధికి తోడ్పాటు కావాలని ఆకాంక్షించారు ప్రస్తుతం సమాజంలో సంప్రదాయాలు పాటించడం లేక పోతున్నారు. ప్రస్తుతం మారుతున్న టెక్నాలజీకి అనుకూలంగా ఉండడంవల్ల సంస్కృతి సంప్రదాయాలను మర్చిపోవడం జరుగుతుంది కావున. వాటిని మరవకుండా ప్రస్తుతం టెక్నాలజీ వాడుకునే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. మహిళలు కేవలం ఇంటికే పరిమితం కాకుండా సమాజంలో వివిధ రంగాలలోని ఉద్యోగాలలో కూడా రాణించాలని కోరారు. ఆ మహిళ ప్రతి గ్రామంలో మహిళా సంఘాలు ఉంటాయి వాటిలో మహిళలు బ్యాంకుల ద్వారా వచ్చే రుణాలతో తక్కువ వడ్డీతో పరిశ్రమలు చిన్నచిన్న కుటీర వ్యాపారం ఏర్పాటు చేసుకొని మహిళలు కూడా అభివృద్ధి చెందాలని ప్రభుత్వములు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. మహిళలకు మహిళ సాధికారం కోసం ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే సతీమణి మాట్లాడుతూ. గద్వాల ఎమ్మెల్యే మహిళల పై ప్రత్యేక దృష్టి గురించి మహిళలు కూడా సమాజంలో అన్ని రంగాల్లో రాణించాలని పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సైకిల్ పంపిణీ స్టడీ మెటీరియల్ పంపిణీ డీఎస్సీ వంటి పోటీ పరీక్షలలో దూర ప్రాంతాలకు వెళ్లి శిక్షణ పొందడానికి మహిళలకు ఇబ్బంది అవుతుందని చెప్పి ప్రత్యేకంగా సొంత ఖర్చులతో గద్వాల ప్రాంతంలోని వారికి ఉచితంగా ఏర్పాటు చేయడం జరిగింది ఆర్థికంగా ఎదగాలని సమత సేవాసమితి మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్ల శిక్షణ అందజేయడం జరుగుతుంది అని తెలిపారు. ప్రస్తుతం పరిస్థితులకు సమాజంలో ఎన్నో మార్పులు చేర్పులు జరిగాయి గతంలో మహిళలను ఇంటికి మాత్రమే పరిమితం చేయువారు కానీ నేటి ప్రస్తుతం మారుతున్న తరుణంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని జరుగుతుంది. మహిళలకు సంబంధించిన గత ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన పథకాలను కొనసాగించే విధంగా కృషి చేయాలని కోరారు. మహిళా భద్రత ప్రాధాన్యతనిస్తూ మహిళా సాధికారికత లక్ష్యంగా ముందుకు వెళ్తు తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి మహిళ సామాజిక ఆర్థిక పురోగతి సాధించి , మహిళా రక్షణ ,సమగ్ర వికాసం, సంక్షేమం అభివృద్ధి కోసమే అనేక పథకాలు అమలు చేస్తూ మహిళలకు అడుగడుగునా అండగా ఉంటూ , మహిళా అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. మహిళలను మహిళా దినోత్సవం రోజు మాత్రమే గౌరవించడం ప్రతిరోజు మహిళలను గౌరవించాలి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ రంగాల ఉద్యోగులు, మాజీ ప్రజా ప్రతినిధులు, జిల్లాస్థాయి నాయకులు, మహిళలు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మానసిక శారీరక దృడత్వానికి క్రీడలు ఎంతో అవసరం : ఎస్పీ రావుల గిరిధర్



**వనపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ :** శుక్రవారం రోజు జిల్లా కేంద్రంలోని సిల్వర్ జూబ్లీ క్లబ్ వనపర్తి వారి ఆధ్వర్యంలో స్వర్గీయ నారమ్మ నర్సిరెడ్డి మరియు బాదం పాండురంగయ్య స్మారక పురుషుల ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాస్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలకు మా సిల్వర్ జూబ్లీ క్లబ్ సభ్యుల నిర్వహించిన షటిల్ బ్యాడ్మింటన్ క్రీడలకు ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ముందుగా క్రీడల్లో ఉత్సహంగా పాల్గోన్న క్రీడాకారులతో పాటు, క్రీడల నిర్వహకులకు ఎస్పీ అభినందనలు తెలిపారు. క్రీడలలో పాల్గొనడం ఎంతో స్ఫూర్తి దాయకమని ప్రతి ఒక్కరు క్రీడలను ఆడుతూ మనసిక, శారీరక దృఢత్వాన్ని కాపాడుకోవాలని తెలియజేశారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని మీరు ఈ క్రీడల ద్వారా మీ శారీరక దారుఢ్యం మెరుగుపడటంతో పాటు, పనిఒత్తిళ్ళను అధిగమించి ఆరోగ్యంగా వుంటారని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి సీఐ కృష్ణ, సిల్వర్ జూబ్లీ క్లబ్ అధ్యక్షుడు, ఎం.సత్యశీలా రెడ్డి, సెక్రటరీ ఎన్ కృష్ణారెడ్డి, వైస్ ప్రెసిడెంట్, దామోదర్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ,ఏ రమేష్, ట్రెజరర్, బి నరసింహ, గేమ్ సెక్రెటరీ, ఎస్ మోహన్ రెడ్డి, ఎంసీ నెంబర్లు, తిమ్మారెడ్డి, రవీందర్, ఎం శ్రీనివాసులు, మరియు సిల్వర్ జూబ్లీ క్లబ్ సభ్యులు మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

## జామ మజీద్ దే హుసేని మిడ్జిల్ లో ఇఫ్తార్ విందు - మజీద్ సదర్ యండి జహాంగీర్



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ముస్లిం సోదరులకు రంజాన్ నేల సందర్భంగా యండి సాబర్ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. వారికి మైనారిటీ సోదరులు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని మిడ్జిల్ ముస్లిం మత పెద్దలు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ మాసం ప్రారంభం కావడంతో ముస్లిం సోదరులు నెల రోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలో ఉండి సాయంత్రం దీక్ష విరమణ (ఇఫ్తార్) సమయంలో మజిదులో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం సంతోషం కలిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు సదర్ యండి జహాంగీర్,ఇమామ్ సబ్ ఇర్ఫాన్ , మౌజం మహబూబ్ ,హకీం పాషా ,ఖాజా నిరంజన్ ,అబ్దుల్ నబీ , మహబూబ్ సెట్ ,నిస్సార్ ,సిరాజ్ ,సిద్దిక ,జబ్బార్ ,ఉస్మాన్,మహబూబ్ ,అన్వర్ ,మతీన్ ,అలీ ,రహీమ్ సమీర్ ,నజీర్ ,సద్దాం ,ఖజు,వసీం తదితరులు విందులో పాల్గొన్నారు.

## అనాధలకు ఆర్థిక సహాయం



**మల్దకల్ మేజర్ న్యూస్** మల్దకల్ మండలం చర్ల గార్లపాడు గ్రామంలో తల్లి తండ్రి మరణించగా ముగ్గురు పిల్లలు అనాధలయ్యారు. వారికి అనేకమంది అండగా నిలిచి ఆర్థిక సహాయం అందిస్తున్నారు. గార్లపాడు గ్రామానికి చెందిన ఈదన్న గౌడ్ రూ.5వేలు ఆర్థిక సహాయం చేశారు. అనాధలకు మేమున్నామంటూ ముందుకు వస్తున్న దాతలుకో గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## ఉపాధ్యాయుడు శివకుమార్‌కి ఘన సన్మానం



**ధన్వాడ మేజర్ న్యూస్ :** బదిలీలలో మహాబూబ్ నగర్ జిల్లాకు బదిలీ అయినా ఉపాధ్యాయుడు శివకుమార్ కి కొండ్రోని పల్లి ప్రధానోపాధ్యాయులు రవివర్మ కృష్ణకుమార్ ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు విద్యార్థులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు శివ కుమార్ సేవలను కొనియాడుతూ వారితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకోవడం జరిగింది. కార్యక్రమంలో నారాయణపేట తపస్ జిల్లా ఉపాధ్యక్షులు రమేష్ జిల్లా కార్యవర్గ సభ్యులు సికిందర్,తిరుపతయ్య మరియు మండల బాద్యులు సురేష్ కుమార్, రాములు, రాజశేఖర్, నరేందర్, ప్రేమ్, తులసీరామ్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మూడవరోజు ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** మూడవరోజు ప్రశాంతంగా ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు ముగిసినట్లు ఎగ్జామ్ చీఫ్ సూపరిండెంట్ రామ్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఈ సందర్భంగా రామ్ రెడ్డి మాట్లాడుతూ కల్వకుర్తి పట్టణంలో ఏడు సెంటర్లలో ఇంటర్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు, 1588 మంది విద్యార్థులకు గాను 1528 విద్యార్థులు హాజరయ్యారని, 60 మంది విద్యార్థులు గై హాజరైనట్లు ప్రిన్సిపల్ రామ్ రెడ్డి వెల్లడించారు, పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు అన్ని వసతులు ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

## సి-ఈఐఆర్ పరిజ్ఞానంతో ఫోన్ గుర్తించి బాధితునికి అప్పగింత






**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం తాడిపర్తి గ్రామానికి చెందిన బురాన్ కు పోగొట్టుకున్న సెల్ఫోన్ అప్పగించినట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు వివరాలు ఇలా ఉన్నాయి గ్రామానికి చెందిన బురాన్ ఫిబ్రవరి 5వ తేదీన సెల్ ఫోను పోగొట్టుకోవడంతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని సి ఈ ఐ ఆర్ సాంకేతిక పరిజ్ఞానంతో పోయిన సెల్ ఫోన్ గుర్తించి బాధితునికి అప్పగించినట్లు ఎస్సై తెలిపారు ఎవరైనా సరే సెల్ ఫోన్లు పోగొట్టుకున్న వెంటనే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే సి ఈ ఐ ఆర్ సాంకేతిక పరిజ్ఞానని ఉపయోగించి గుర్తించవచ్చునని ఇది గమనించాలని ఎస్సై తెలిపారు అదేవిధంగా మండల పరిధిలోని తాడిపర్తి గ్రామానికి చెందిన జోగు సురేష్ ఫిబ్రవరి 22వ తేదీన తన సెల్ ఫోన్ పోగొట్టుకొని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా సి ఈ ఐ ఆర్ సాంకేతిక పరిజ్ఞానంతో గుర్తించి బాధితునికి అప్పగించినట్లు ఎస్సై తెలిపారు

## అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నాడని ప్రియుడితో కలిసి భర్తను చంపించిన భార్య

### - పాన్ గల్ లో చోటు చేసుకున్న సంఘటన - నిందితులను మీడియా ముందు ఉంచిన వనపర్తి డిఎస్పి వెంకటేశ్వర్లు




**వనపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా పానగల్ మండల కేంద్రంలో ఈ నెల 1న అనుమాన స్పద స్థితిలో వ్యక్తి మృతి చెందిన ఘటన కేసును పానుగల్ పోలీసులు చేదించారు. అందుకు సంబంధించిన వివరాల ను శుక్రవారం వనపర్తి సర్కిల్ కార్యాలయంలో వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వర రావు వివరాలు వెల్లడించారు.. ఎండి. జాఫర్ ఖాన్ తండ్రి మన్సూర్ ఖాన్, వయస్సు: 45 సంవత్సరాలు, కులం: ముస్లిం, ప్రాంతం: వ్యాపారం, పానగల్ గ్రామం మరియు మండలం.పానగల్ గ్రామానికి చెందినా ఎం డి పర్వీన్ బేగం భర్త ఎం.డి రహమతుల్లా, వయసు 26 సం. లు ఇప్పటికి సుమారు 12 సం.. రాల క్రితం కర్నూల్ పట్టణానికి చెందినా ఎండి రహమతుల్లా తండ్రి అబ్దుల్ మదిని, వయసు 44 ససంవత్సరాలు తో వివాహం అయినది. వారికి ఒక అబ్బాయి, ఇద్దరు ఆడ పిల్లలు సంతానం కలరు. వారికి పెండ్లి అయిన తరువాత రెండు సం.రాలు కర్నూల్ పట్టణంలో ఉన్నారు. వారిద్దరి మధ్య సంసారం విషయం లో గొడవలు రావటంతో, అందాజ పది సంవత్సరాల క్రితమే భార్య భర్తలు మరియు వారి ఇద్దరు పిల్లలతో కలిసి ఆమె తల్లిగారి గ్రామమైన పానగల్ కు వచ్చి సంతబజార్ కు దగ్గరలో కిరాయి ఇంటిలో ఉంటూ జీవనం కొనసాగిస్తున్నారు. ఆమె భర్త పెయింటింగ్ పని మరియు మటన్ కటింగ్ పనిచేస్తు, ఆమె సంతబజార్ నందు ఒక టైలర్ షాప్ లో టైలరింగ్ నేర్చుకొనుచుండగా టైలరింగ్ షాప్ పక్కన వుండే కిరాణం షాపు నడుపుచున్న ఏ 1 కుమ్మరి రాఘవేంద్ర వయసు 31 సంవత్సరాలుతో పరిచయమై, వారిద్దరి మధ్య అక్రమ సంబందం ఏర్పడింది. పర్వీన్ తన ఇంట్లో ఎవరూ లేని సమయంలో, రాఘవేంద్రను ఇంటికి పిలిచేదని అల చాలా సార్లు వారు శారీరకంగా కలిసివాళ్ళని తెలిపినది. అదే క్రమం లో అందజా ఒక నెల తరువాత పర్వీన్, రాఘవేంద్రలు ఇంటిలో ఉండగా ఆమె భర్త రహమతుల్లా వారిని చూసి పట్టుకొని వారిద్దరిని కొట్టినాడని. అట్టి విషయంలో ఆమె భర్త రహమతుల్ల పానగల్ గ్రామంలో గల పీర్ల చావిడి నందు వారి ఇరువురి కుటుంబ పెద్దల సమక్షంలో పంచాయితీ పెట్టి వారిని మందలించినాడు, వారి అక్రమ సంబంధం మనసులో పెట్టుకొని ఆమె భర్త రహమతుల్లా తరుచూ ఆమెను చిత్రహింసలు పెడుతు, రాఘవేంద్రతో కూడా గొడవ పెట్టుకొనేవాడు. ఆమె భర్త బ్రతికున్నంత కాలం వారికీ ఇబ్బందులు తప్పవని భావించి, ఎలాగైనా సరే రహమతుల్లా ను చంపమని లేదా ఆమెను ఎక్కడికైనా తీసుకెళ్ళమని రాఘవేంద్ర తో చెప్పగా, రాఘవేంద్ర తనకు పరిచయమున్న కురుమూర్తి తో అట్టి విషయం చెప్పి దానికి గాను కురుమూర్తి రాఘవేంద్ర కు ఇవ్వవలసిన డబ్బులు మాఫీ చేస్తానని చెప్పటంతో కురుమూర్తి కూడా అందుకు ఒప్పుకాగా, అందుకు ఆమె కూడా సరే అని ఒప్పుకున్నాది. వారు అనుకున్న పథకం ప్రకారం తేది 01.03.2025 రోజు తెల్లవారుజామున అందాజా 04:00 నాలుగు గంటల సమయంలో రాఘవేంద్ర, కురుమూర్తిని రహమతుల్ల ఇంటికి పంపించి రహమతుల్లాతో గొర్రెను కోసేది ఉంది అని చెప్పి తన వెంట తీసుకొని పానగల్ గ్రామా శివారులో ప్రభుత్వ జూనియర్ కాలేజీ దగ్గర ఉన్న కేల్ ఐ కాలువ దగ్గరకు వెళ్ళగా. అప్పటికే రాఘవేంద్ర తన బైకు పై అక్కడికి వచ్చి వారికీ కనిపించకుండా దాగుకొని వెనకాల వస్తున్న రహమతుల్లాను రాఘవేంద్ర, రహమతుల్లా చేతిలో ఉన్న కత్తిని లాగి విసిరేసి అతనిని కూడా క్రింద పడవేయాగా రహమతుల్లా అరుస్తుండగా రాఘవేంద్ర తన చేతులతో అతని నోరును మూయటానికి ప్రయత్నించగా, రహమతుల్లా రాఘవేంద్ర ఎడమ చేతి చూపుడు వెలిని కొరికినాడు, దాని వాళ్ళ రాఘవేంద్ర గోరు ఊడిపోయి రక్తం కారినది. అప్పుడు రాఘవేంద్ర తన చేతులతో అతన్ని గొంతు పిసుకుతుండగా కురుమూర్తి అతని చేతులు పట్టుకున్నాడు. అప్పుడు రాఘవేంద్ర వెంటనే కురుమూర్తి మెడలో ఉన్న కర్చీపు తీసి రహమతుల్లా గొంతుకు బిగించి ఊపిరాడనియకుండా గట్టిగా పట్టుకున్నాడు. కొద్దిసేపటికి రహమతుల్లా ఉపిరిఆడక చనిపోయాడు. దాంతో ఎవరికి అనుమానం రాకుండా ఉండాలని రహమతుల్లా శవమును మరియు అతని వెంట తెచ్చుకున్న కత్తిని పక్కనే ఉన్న %ఖూ×% కాల్వలో పడేసి, రహమతుల్లా ను చంపడానికి వాడిన రక్తం అంటిన కర్చీపు అక్కడే ఎక్కడో పడిపోయినది. ఆ చీకటిలో వారికీ దొరకలేదు. రహమతుల్లా కాలువలో పడి చనిపోయాడని అనుకునే విధంగా అతని చెప్పులు టోపీ కూడా తీసి కాలులో పడేసి రాఘవేంద్ర మరియు కురుమూర్తిలు కలిసి మోటార్ సైకిల్ పై వెళ్లిపోయినారు.

**నిందితుల వివరాలు :** %ూ%-1: సూగూరు రాఘవేందర్ %ూ/శీ% బిచిన్న, వయస్సు 31 సంవత్సరాలు, కులం: కుమ్మరి, %ఱఇఎ% వ్యాపారం, %=/శీ ఎ.చీశీ%: 8-53, సంతబజార్, పంగల్ గ్రామం మరియు మండలం, వనపర్తి జిల్లా. %ూ%-2-ప్యాట కురుమూర్తి %ూ/శీూ%. నర్సింహ, వయస్సు: 30, కులం: %ాజ%మాదిగ, %ాఎఎ% లేబర్, %=/శీ ఎ.చీశీ: 3-1, రాజ% కాలనీ, పానల్ గ్రామం మరియు మండలం, వనపర్తి జిల్లా, %ూ%-3-పర్వీన్ బేగం భర్త రహమతుల్లా, వయస్సు: 27 సంవత్సరాలు, కులం: ముస్లిం, %ాఎఎ%: టైలర్, పాన్ గల్ గ్రామం మరియు మండలం, వనపర్తి జిల్లా నిందితుల నుంచి స్వాధీన పరచుకున్న వస్తువులు 1) నేరస్తలంలో నిందితులు మృతుడిని చంపటానికి ఉపయోగించిన మోటార్ సైకిల్ 2) నిందితుల మూడు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసును ఛేదించడంలో ప్రతిభ చూపిన వనపర్తి సీఐ, కృష్ణ,పానుగల్ ఎస్సై,శ్రీనివాసులు , పోలీసు సిబ్బందిని డిఎస్పీ ప్రత్యేకంగా అబినధించారు. ఈ సమావేశంలో వనపర్తి సీఐ, కృష్ణ, పానుగల్ ఎస్సై, శ్రీనివాసులు, శిక్షణ ఎస్సైలు, హిమబిందు,నరేష్, వేణుగోపాల్ దివ్యా రెడ్డి పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## గ్రామ సమస్యలు పరిష్కరించాలని కార్యాలయం ముందు ధర్నా



**అమరచింత, మేజర్ న్యూస్:** మరిచింత మండల పరిధిలోని పామిరెడ్డి పల్లెలో నెలకొన్న సమస్యలన్నింటినీ పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం గ్రామపంచాయతీ ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు బి వెంకటేష్ మాట్లాడుతూ గ్రామంలో ప్రజలకు మంచినీటి సౌకర్యం సక్రమంగా పంపించేసేందుగాను నూతనంగా వాటర్ ట్యాంకు నిర్మించి ప్రజలకు మంచినీటి దాహార్తిని తీర్చాలని డిమాండ్ చేశారు. గ్రామంలో మురుగునీరు రోడ్లపై పారుతూ ప్రజలకు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన విచారం వ్యక్తం చేశారు. గ్రామంలో మురుగు కాలువల నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువులు ఆసరా పింఛన్లను తీసుకోవడానికి అమరచింతలోని పోస్ట్ ఆఫీస్ కు వెళ్లి తీసుకోవడం ద్వారా అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన ఆందోళన చెందారు. ప్రభుత్వ అధికారులు స్పందించి గ్రామంలోనే లబ్ధిదారులకు ఆసరా పింఛన్లను ఇచ్చుటకు ఏర్పాట్లు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఎప్పటికప్పుడు మురుగు కాలువల శుభ్రతను పాటించి దోమల బెడదను నివారించుటకు గ్రామపంచాయతీ అధికారులు చర్యలు చేపట్టాలని వెంకటేష్ డిమాండ్ చేశారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యదర్శి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ గ్రామ కార్యదర్శి మోహన్, నాయకులు రాజు, మహేష్, బాలకృష్ణ, అశోక్, నాగరాజు, శివకాంత్, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మిర్చి పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి - సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు ఆర్ఎన్. రమేష్



**అమరచింత, మేజర్ న్యూస్:** మిర్చి పంటలకు ప్రభుత్వం గిట్టుబాటు ధరలు కల్పించాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు ఆర్ఎన్. రమేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం అమరచింత మండల పరిధిలోని చంద్ర నాయక్ తండ లో నెలకొన్న ప్రజా సమస్యలపై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నాయకులు ఆర్యన్ రమేష్, అజయ్ లు మాట్లాడుతూ మండల పరిధిలోని రైతులు వందల ఎకరాలలో మిర్చి పంటలను సాగు చేశారు. మిర్చి పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు అనేక రకాలుగా నష్టపోయారని వారు విచారం వ్యక్తం చేశారు. మిర్చి పంటలను దళారులు తక్కువ ధరలకు కొంటున్నారని, ప్రభుత్వమే నేరుగా రైతుల దగ్గర నుంచి మిర్చి పంటలను కొనేందుకుగాను చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. మిర్చి పంటలకు ప్రత్యేక బోర్డును నియమించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. చంద్ర నాయక్ తండాలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. గిరిజన తండా పంచాయితీలను గత ప్రభుత్వం పూర్తిగా విస్మరించి అభివృద్ధి చేయకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని వారు ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి తాండాలో గ్రామపంచాయతీ బిల్డింగును నిర్మించాలని, తండాలో మురుగు కాల్వలు, సీసీ రోడ్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకం ద్వారా చిన్నచింతకుంట వెళ్లే రోడ్డును నక్షబాట రోడ్డును వెంటనే పనులను చేపట్టాలని రమేష్, అజయ్ లు డిమాండ్ చేశారు. అ తండాలో విద్యుత్ సమస్య తో తాండవాసులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని విచారం వ్యక్తం చేశారు.లో వోల్టేజీ సమస్యలు పరిష్కరించి గిరిజనులకు న్యాయం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ నాయక్, పుల్యా నాయక్, పాండు నాయక్, పాల్య నాయక్, తిరుపతి, రమేష్, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌ఓసి అందించిన ఎమ్మెల్యే జిఎంఆర్



**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనపురం మండలం దుప్పల్లి గ్రామానికి చెందిన సుతారి కృష్ణ కు కొన్ని రోజుల నుండి గుండె సమస్యతో బాధపడు తున్నారు రెక్కాడితే గాని డొక్కాడని పేద కుటుంబానికి గుండె ఆపరేషన్ చేయించుకోవడానికి ఆర్థిక ఇబ్బందులవల్ల ఆపరేషన్ చేయించు కోలేకపోయారు. గుండె సంబంధించిన ఆపరేషన్ కొరకు నిమ్స్ ఆస్పత్రికి సీఎం సహాయ నిధి ద్వారా 2 లక్షల, 75,000 వేల రూపాయల %బూజ% ని వారి కుటుంబ సభ్యులకు అందజేసిన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూధన్ రెడ్డి. కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. పేదరికానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటికీ అండగా ఉంటుంది. ఇది పేదల ప్రభుత్వమని ఎమ్మెల్యే జిఎంఆర్ అన్నారు.

## రేవల్లి తాసిల్దార్ కార్యాలయ భవన నిర్మాణానికి 32 లక్ష రూపాయలు నిధులు మంజూరు

**గోపాలపేట మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా రేవల్లి తాసిల్దార్ కార్యాలయం భవన నిర్మాణానికి 32 లక్షల రూపాయల నిధులు మంజూరు అయినట్లు కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య శిలారెడ్డి తెలిపారు వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తీసుకురావడంతో మంత్రి నిధులు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు దీంతో జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి అందుకు సంబంధించిన ప్రోసిడింగ్ పత్రాలను అందజేసినట్లు తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మెగా రెడ్డికి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి మండల ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

## విద్యార్థులు చదువుకుంటేనే భవిష్యత్తులోబంగారు భవిష్యత్తు : ఎస్పీ జానకి



**కోయిలకొండ మేజర్ న్యూస్** ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు బాగా చదువుకుంటేనే భవిష్యత్తులో బంగారు భవిష్యత్తు ఉంటుందని ఎస్పీడీ జానకి తెలిపారు. శుక్రవారం మండలంలో ఉన్నఇబ్రహీం నగర్ గ్రామంలో నీ పాఠశాలలో శుక్రవారం జిల్లా ఎస్పీ గ్రంథాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. విద్యార్థుల జ్ఞానం అభివృద్ధి కొరకు గ్రంథాలయాన్ని కృషిచేసినా ఆకర్షణ సతీష్ ను అభినందించారు. హైదరాబాద్ కు చెందిన ఆకర్షణ సతీష్ తమ సొంత ఖార్చులతో ఇప్పటివరకు 20 గ్రంథాలయాలను ఏర్పాటుచేశారుకాబట్టి వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డీఈవో నవీన్ కుమార్ ,హెచ్ఎం వెంకట్ జి. ఎంపీడీవో హరిచంద్ర రెడ్డి ,ఎస్సై భాస్కర్ రెడ్డి. ఏ ఎం ఓ శ్రీనివాస్ ,సీఎమ్ఓ బాలు యాదవ్,ప్రత్యేక అధికారి శైలజ శ్రీ , ప్రధానోపాధ్యాయులు, నర్సింలు,పి ఆర్ టు ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి,సెక్రటరీ శైలజ గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# అతి త్వరలో సొంత భవనంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం

### - స్థల పరిశీలన చేసిన ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి - వేసవిలో నీటి సరఫరాపై ఎమ్మెల్యే రివ్యూ మీటింగ్





**మఖ్తల్ మేజర్ న్యూస్** పట్టణంలో నూతన సబ్ రిజిస్టర్ కార్యాలయ నిర్మాణం కొరకు ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి స్థల పరిశీలన చేశారు. పట్టణంలోని పాత బజార్ వద్ద స్థలాన్ని పరిశీలించి, అధికారులకు త్వరితగతిన పనులు ప్రారంభించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కట్టా సురేష్ గుప్తా, మాజీ జడ్పీటీసీ లక్ష్మారెడ్డి, మండలాధ్యక్షుడు, మార్కెట్ వైస్ చైర్మన్ గణేష్ కుమార్, చంద్రకాంత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు. వేసవి సీజన్ సందర్భంగా నీటి ఇబ్బందులు తలెత్తకుండా ఎంపిడిఓ కార్యాలయంలో ముందస్తుగా ఉన్నతాధికారులతో ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి సమీక్ష సమావేశం నిర్వహించారు. వేసవిలో నియోజకవర్గంలోనీ ప్రతి గ్రామానికి త్రాగు నీరు అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడైనా సమస్యలు ఎదురైతే వెంటనే ముఖ్యనాయకుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్, నీటి పారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు.

## బొందలపల్లి గ్రామ రైతుల, గ్రామస్థుల విద్యుత్ ఓల్టేజ్ సమస్యలు తీర్చిన ఎమ్మెల్యే డా. రాజేష్ రెడ్డి



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** నాగర్ కర్నూల్ మండలం లోని బొందలపల్లి గ్రామంలో గత కొన్ని రోజులుగా విద్యుత్ లోవోల్టేజి సమస్య తో రైతులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు దీంతో ఈ సమస్యను స్దానిక ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి దృష్టికి తేవడం తో ఎమ్మెల్యే వేంటనే స్పందించి బొందలపల్లి గ్రామస్థుల కోరిక మేరకు విద్యుత్ శాఖా నుంచి కొత్తగా ఒక కిలోమీటరు మేర విద్యుత్ లైన్ ఏర్పాటు చేయించి బొందలపల్లి గ్రామానికి విద్యుత్ సరఫరాను గోపాల్ పేట సబ్ స్టేషన్ నుంచి నాగర్ కర్నూల్ విద్యుత్ సబ్‌స్టేషన్‌కు మార్చి అట్టి లైన్‌ను శుక్రవారంఎమ్మెల్యే ,విద్యుత్ శాఖ అధికారులతో కలిసి పూజ నిర్వహించిప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ రమణ రావు మాజీ కౌన్సిలర్ లు, మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## వనపర్తి నియోజకవర్గంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు మహర్దశ

### - మౌలిక సదుపాయాల కల్పన కోసం రూ : 4,66 కోట్ల రూపాయలు మంజూరు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

### - ఎంఎల్ఏ తూడి మేఘా రెడ్డి - ప్రొసీడింగ్స్ జారీ చేసిన జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి

**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాలలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు మహర్దశ చేకూరినట్లు వనపర్తి శాసనసభ్యులు సభ్యులు మేఘారెడ్డి పేర్కొన్నారు గత పదేళ్ల పాలనలో బీ ఆర్ ఎస్ ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం చేపట్టి ప్రభుత్వ ధనాన్ని వృధా చేసిందే తప్ప నిరుపేదలకు కేటాయించిన ఇండ్ల నాణ్యతలో మౌలిక సదుపాయాల కల్పనలో ఎలాంటి చర్యలు చేపట్టలేదన్నారు నిరుపేదల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని డబల్ బెడ్ రూమ్ ఇళ్లలో, విద్యుద్దీకరణ, తాగునీటి సమస్య, మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని కోరుతూ వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి గారు రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి నివేదించిన అభ్యర్థన మేరకు స్పందించిన మంత్రి వనపర్తి నియోజకవర్గ పరిధిలో వివిధ ప్రాంతాల్లో నిర్మించిన 909 డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు గాను 4,66,94,283 కోట్ల రూపాయలను మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు ఖిల్లా ఘణపురం మండలంలోని..గార్లబండ తండా కు చెందిన 20 డబల్‌బెడ్ రూమ్‌లకు కర్నే తండా షాపూర్ కు చెందిన 5 డబల్ బెడ్ రూమ్ లకు కోతులకుంట తండాకు చెందిన 24 డబల్ బెడ్ రూమ్ లకు మామిడిమాడ గ్రామానికి చెందిన 40 డబల్ బెడ్ రూములకు ముందరితండాకు చెందిన 15 డబుల్ బెడ్ రూమ్ లకు సల్కేలాపురం గ్రామానికి చెందిన 50 డబుల్ బెడ్ రూమ్ లకు తిరుమలాయపల్లి గ్రామానికి చెందిన 20 డబల్ బెడ్ రూమ్ లకు పెబ్బేరు మండలం గుమ్మడం గ్రామానికి చెందిన 100 డబుల్ బెడ్ రూమ్ లకు పెబ్బేరు కు చెందిన 24 డబల్ బెడ్ రూమ్ లకు పెద్దమందడి మండలం బుగ్గ పల్లి తండా కు చెందిన 17 డబల్ బెడ్ రూమ్ లకు వనపర్తి పీర్లగుట్టకు చెందిన 144 డబల్ బెడ్ రూమ్ లకు పీర్లగుట్టకు చెందిన 150 డబుల్ బెడ్ రూమ్ లకు వనపర్తి రాజపేటకు చెందిన 96 డబల్ బెడ్ రూమ్ లకు వనపర్తి మండలం చిట్యాల కు చెందిన 294 డబులు బెడ్ రూమ్ లకు నిధులు మంజూరయ్యాయని ఇందుకు సంబంధించిన పనులను వెంటనే చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు అడిగిన వెంటనే స్పందిస్తూ నిధులు మంజూరు చేసిన రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు




## ఇంటర్ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్



**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్ :** జడ్చర్ల పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల,ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, ఉదయ మెమోరియల్ హై స్కూల్ లలో కొనసాగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను కలెక్టర్ విజయేందిర బోయి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరు,. పరీక్షా కేంద్రాల్లో కనీస వసతులు పరిశీలించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సజావుగా పరీక్షలు జరిపించాలని సూచించారు. పరీక్ష పూర్తయిన వెంటనే ఆన్సర్ షీట్లు తగిన పోలీసు బందోబస్తు మధ్య నిర్దేశిత కేంద్రాలకు తరలించాలని, ఎలాంటి కాపీయింగ్ కు అవకాశం లేకుండా పూర్తి పారదర్శకంగా, పక్కాగా పరీక్షలు జరిపించాలని ఆదేశించారు. ఎలక్ట్రానిక్ గాడ్జెట్ లు ,మొబైల్ ఫోన్ లు వంటి ఉపకరణాలు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించకూడదని సూచించారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్యలో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్
గద్వాల జిల్లా :
గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు, అయిజ
నారాయణపేట జిల్లా : ఊట్కూర్, మద్దూర్
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా :
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, ఉప్పునుంతల, తిమ్మాజిపేట
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757